గృహలక్ష్మి పథకానికి రూ.6లక్షలు ఇవ్వండి



నవతెలంగాణ- నకిరేకల్

గృహలక్ష్మి పథకానికి ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు లేకుండా దరఖాస్తులు తీసుకొని అర్హులైన పేదలందరికీ గురు లక్ష్మీ పథకం వర్తింపచేయాలని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణ ధరలు విపరీతంగా పెరగడంతో ప్రభుత్వం ఇచ్చే రూ. మూడు లక్షలు సరిపోవని ఆ మొత్తాన్ని రూ. 6 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.గృహలక్ష్మి పథకం నిరంతర పక్క ఇలా కొనసాగాలని కోరారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి, రాములు, వెంకన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

నల్లగొండ

బుధవారం | సెప్టెంబర్ 06, 2023 | www.navatelangana.com

8న విజేత కాలేజీలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 8న విజేత కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు విజేత డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల దనుంజయ్య తెలిపారు. పదో తరగతిలో 60శాతం, ఇంటర్మీడియట్ ఎంపిసి, బై పిసి లో 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి 20 సంవత్సరాలలోపు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రెండు పాస్ ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. ఎం ఎస్ ఎన్ లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ జాబ్ అయిన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 11 వేలకు పైగా జీతం ఇవ్వబడుతుందని, ప్రాంతాలలో ఉద్యోగాలు చేసే వారికి హాస్టల్, భోజనం సదుపాయంలో రాయితీ కల్పించబడుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం కళాశాలలో, 7075986130, 7075986025, 8096888868 లకు సంప్రదించాలని కోరారు.

ఆశావర్కర్స్‌కు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 18 వేలు నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం తిప్పర్తి మండల పీహెచ్‌సీ ముందు ధర్నా నిర్వహించి డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ 11న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్షులు టి. పార్వతమ్మ, గాదరి పూలమ్మ నిర్మల, బిక్షమమ్మా, ఎల్లమ్మ , మల్లేశ్వరి, శైలజ,రేణుక, పుష్ప, విజయ, నాగమ్మ, రాజేశ్వరి, నీలమ్మ, సైదమ్మ వెంకటమ్మ జ్యోతి, పద్మ, చంద్రకళ, రుద్రమ్మ, సుజాత, యాదమ్మ, వసంత, సువర్ణ, సునీత, లక్ష్మి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షురాలు రామావత్ కవిత ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించి డాక్టర్ ఇక్బాల్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ (సిఐటియు) మండల కార్యదర్శి దేపవత్ సునీత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ళ కవిత, మమత, సునీత, రజిత, అరుణ, అలివేలు, సైదమ్మ, విజయలక్ష్మి, శోభ, యాదమ్మ, లక్ష్మమ్మ, పద్మ, కౌసల్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ: ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేల ఫిక్స్‌వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.కరోనా రిస్క్ అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 11న చేపడుతున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఆశావర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మర్రిగూడ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల పద్మ, సైదాభేగం పాల్గొన్నారు.

దామరచర్ల : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో దామచర్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి , ప్రజాసంఘాల నాయకులు వినోద్ ,పాపా నాయక్ లు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఆశాలను పర్మినెంట్ చేయాలని, ఆరోగ్య బీమా 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు, వారికి ఇస్తున్నటువంటి రిజిస్టర్లు ప్రభుత్వమే ఇవ్వాలని, నాణ్యమైన శారీస్ ను అందజేయాలని స్మార్ట్ మీ బాక్సులు ఆశాల తోటి తెప్పించకూడదని , సమస్యల గురించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.యూ కార్యక్రమంలో ఆశలు శ్రీదేవి , పద్మ ,జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల పితామహుడు



నవతెలంగాణ-దేవరకొండ

సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల పితామహుడు అని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన 52మందికి రూ.52లక్షలు ,కొండమల్లేపల్లి మండలానికి చెందిన 32మందికి రూ.32లక్షల కల్యాణలక్ష్మీ చెక్కులను, చీరలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు.కళ్యాణ లక్ష్మీ పేదలకు వరం ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారులు మారుపాకుల సురేష్ గౌడ్,వసునూరి యుగేందర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగా రెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,వైస్ చైర్మన్ రహత్ అలీ, టివిఎన్ రెడ్డి,రమావత్ దాస్రు నాయక్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్‌గౌడ్,నేనావత్ శ్రీను,మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తులిసిరామ్,జెల్ల రేణు గౌడ్,పాల్లవత్ దాస్రు నాయక్, రమావత్ దిప్ల నాయక్,దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీ పరిధిలోని ఒంటెద్దుగూడెం గ్రామానికి చెందిన సామ రామచంద్రారెడ్డి (72) అనారోగ్యానికి గురై సోమవారం మధ్యాహ్నం హైదరాబాదులో మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని అతని ధర్మపత్ని సామ యశోదమ్మ, కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ఒంటెద్దుగూడెం లోని వారి సొంత నివాసానికి చేర్చారు. ఒక కుమారుడు బెంగళూరులో వ్యాపారం చేస్తుండగా, కుమార్తె ఉష, అల్లుడు యూఎస్ఏ లో పనిచేస్తున్నారు. తండ్రి మరణ వార్త విని కుమార్తె హుటాహుటిన అమెరికా నుండి మంగళవారం సాయంత్రానికి ఒంటెద్దు గూడెం చేరుకున్నారు. సామ రామచంద్రారెడ్డి పార్థివ దేహం వద్దకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, నాంపల్లి మండల రైతు బంధు కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు పూల వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు గజ్జెల కృష్ణారెడ్డి, ఒంటెద్దు గోపాల్ రెడ్డి, గజ్జెల శివారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించి తుది వీడ్కోలు పలికారు. అలాగే మల్లపు రాజు పల్లి లో అనుమానాస్పదంగా మృతిచెందిన వ్యవసాయ రైతు కడారి రమేష్ అంత్యక్రియలకు హాజరై అతని కుటుంబసభ్యులను పరామర్శించారు.



గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తాం



నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామ పంచాయితీ భవనాన్ని నిర్మించి తీరుతామని జంకు తండా సర్పంచ్ రవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో పట్టాదారులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 45 లో పట్టా భూమి ఉందని అందులో ఐదు గంటల భూమిని గ్రామపంచాయతీకి దానం చేశారని తెలిపారు. అట్టి భూమిలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు అనుమతి తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ భూ సర్వే అధికారులు సర్వే చేసిన తర్వాతనే పట్టా భూమిగా తేల్చారని చెప్పారు. ప్రతిపక్షాల పార్టీలు కావాలని గ్రామ పంచాయతీ భవనం నిర్మించకుండా ఉండేందుకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇక్కడ ఎవరి భూమిని కూడా కబ్జా చేయడం లేదని తెలిపారు గ్రామానికి చెందిన సరోజ అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అక్కడ గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించి తీరుతామని చెప్పారు. ఈ సమావేశంలో ధనావత్ బిక్షా నాయక్, పట్టాదారులు మలోతు చౌల్కి, మలోతు కమిలి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీబంధు చెక్కులు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మండలం అంగడిపేట గ్రామంలోని బీఆర్సీ ఫంక్షన్‌హాల్‌లో నేడు ఉదయం 11 గంటలకు జిల్లా బీసీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా నియోజకవర్గ స్థాయి బీసీ బంధు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మర్రిగూడ ఎంపీడీవో వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండల ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,లబ్దిదారులు, సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా లక్ష్మణ్‌నాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా రమావత్ లక్ష్మణ్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 2,3,4 తేదీలలో హాలియాలో జరిగినటువంటి ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినారని అన్నారు తన ఎన్నికకు సహకరించినటువంటి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులకు కార్యదర్శులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైంద న్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణు-దేవరకొండ



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ మిత్ర ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ మండలంలో వివిధ పాఠశాలలో పనిచేయుచున్న ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.స్కూల్ అసిస్టెంట్లు ఉపాధ్యాయులు రావిరాల నాగరాజు, మధుబా ల, బాగ్యలక్ష్మ, ఎస్జిటిలు పి .రాధా రాణి, పి. గోవర్ధన్ రావు లను శాలువ, మెమంటో బహుకరించి సన్మానం సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం చంద్రమౌళి మాట్లాడుతూ అన్ని వృత్తులకన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని, దేశ భవిష్యత్తు తరగతి గదితో రూపుదిద్దుకుంటుందని, నేటి విద్యార్థులె రేపటి పౌరులని అన్నారు. సన్మానం పొందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మమ్మల్ని, మా వృత్తిని గుర్తించి సన్మానించినందులకు దేవరకొండ మిత్ర క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు. కార్యక్రమంలో కూరెళ్ళ కృష్ణమాచారి, మాకం మహేష్ ,పగిడిమర్రి రఘురాములు, పి జె సాంస న్, చేరిపల్లి ఎల్లయ్య, బాలరాజు, వెంకటేశ్వర్లు, వనం చంద్రశేఖర్ ,పులిపాటి సన్నీ, ముత్యాల రవి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో అవకతవకల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో జిల్లా విద్యాశాఖ తీవ్ర గందరగోళం సృష్టించి టీచర్ల మనోభావాలు దెబ్బతీసే విధంగా చేసిన డిఇఓ నిర్లక్ష్య వైఖరిని టియస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరమళ్ళ వెంకటేశం లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు గాను మండల స్థాయిలో కమిటీ డీఈఓ తమ ఉత్తర్వువు ద్వారా జిల్లా స్థాయిలో ఎంపిక చేసే విధంగా డీఈవో తెలిపిరని ఆ విధంగా మండల కమిటీ ద్వారా ఎంపికైన వారిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల లిస్టులో చేర్చకుండా అవి పక్కన పెట్టి పైరవీకారులను నేరుగా తీసుకు వచ్చి వారి పేరు ను చేర్చడమే కాకుండా కనీసం దరఖాస్తు చేసుకొని వారిని ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ రూపొందించిన నిబంధనలను పక్కన పెట్టారని అదేవిధంగా ఎంపిక ప్రక్రియలో అన్ని మండలాలకు సమ ప్రాధాన్యం లేకుండా కొన్ని మండలాల నుండి 10 నుండి 15 మందిని ఎంపిక చేయటం కొన్ని మండలాలలో ఎంపిక చేయకపోవడం జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. కొందరి పేర్లు మండల కమిటీ ద్వారా ఎన్నికైనా అవి లిస్టులో లేకపోవడం తో విషయాన్ని విద్యాశాఖ అధికారి దృష్టికి తేగా వాటిలో కొన్ని చేర్చి మరికొన్నిటి ని తమ ఇష్టారాజ్యం గా ఎంపిక చేశారని తెలిపారు. మొదటి లిస్టులో 158 మందిని ప్రకటించి తర్వాత 78 కలిపి 234 మందితో లిస్ట్ విడుదల చేయడం దానిలో కూడా సరైన విధంగా ఎంపిక చేయలేదని, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ద్వారా జిల్లాలో ఉపాధ్యాయులను మరింత ప్రోత్సాహ పరిచి విద్యాభివృద్ధికి తోడ్పడాలి తప్ప ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండకూడదని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు.



బొందల గడ్డ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- కేతెపల్లి

కేతేపల్లి రెవెన్యూ గ్రామంలో నిమ్మలమ్మ చెరువు కట్ట కింద ఉన్న బొందల గడ్డ భూమి ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి అని పిసిసి ముస్లిం మైనారిటీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎం డి యూసఫ్ జానీ డిమాండ్ చేశారు.మంగళవారం కేతపల్లి తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూసఫ్ జానీ మాట్లాడుతూ నిమ్మలమ్మ చెరువు కట్ట కింద రైతులకు70 ఎకరాల వ్యవసాయ భూమి చెరువు జాలు నీటితో వ్యవసాయం చేసుకుంటూ పొట్ట పోసుకుంటూ జీవం కొనసాగిస్తున్నారన్నారు.ఈ వ్యవసాయ భూములకు వెళ్లటందుకు పోరంబోకు సర్వే నెంబరు 817లో 16 గుంటల భూమి కలదు అని చెప్పారు..దీనికి తోడు అక్కనపల్లి కోటయ్య అనే రైతు ఎక్కువ శిశు మరణాలు జరుగుతున్నాయని మరణించిన చిన్నపిల్లల్ని బొంద పెట్టేందుకు ఇతను కూడా ఇతని పట్టా భూమిలో నుండి కొంత భూమిని కేతపల్లి గ్రామస్తులకు దానం ఇచ్చారని తెలిపారు.ఆభూమిలో కేతే పల్లి కి చెందిన ఇద్దరు వ్యక్తులు అట్టి బొందల గడ్డాను జెసిబి ల తో చదును చేసి, ఒకతను గోదాం కట్టినాడు అని ఇంకో అతను పశువుల కొట్టం, మడులు రూపంలో చేసి సేద్యం చేస్తు కడీలు పాతీ న వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య యాదవ్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మట్టె అంతోని పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం

నవతెలంగాణ-పెద్దవూర

గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లోని చిన వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో లో మంగళవారం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవం



జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి,ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పెద్దవూర మండలం చలకుర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రిపురనేని లక్ష్మి ప్రభ, చలకుర్తి జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు నాగమళ్ళ జెస్సిక అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమం లో జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధితో పాటు ఉన్నత విద్య

- ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో ఉద్యోగాలకు నేడు జాబ్ మేళా

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలోని ఇంటర్మీడియట్ ఎంపీసీ లేదా బైపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు హైదరాబాద్ కు చెందిన ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ నందు ఉపాధి తో పాటు ఉన్నత విద్య కల్పించుటకు నేడు ఉదయం 9 గంటలకు జ్యోతి వొకేషనల్ జూనియర్ కాలేజీ హైదరాబాద్ రోడ్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నల్గొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వయస్సు 17-20 ఏండ్ల మధ్య ఉండాలని, పదవ తరగతిలో కనీసం 60 శాతం, ఇంటర్మీడియట్ లో 55 శాతం మార్కులతో ఎంపీసీ లేదా బైపీసీ లేదా వొకేషనల్ కోర్సు(బ్రిడ్జ్ కోర్సు నందు కెమిస్ట్రీ సబ్జెక్టు)లో ఉత్తీర్ణులు అయ్యి ఉండాలని పేర్కొన్నారు. ఒకే ప్రయత్నం లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని,ఇంటర్మీడియట్ 2022-2023 సంవత్సరం నుండి మాత్రమే ఉత్తీర్ణులై ఉండాలని ఆమె పేర్కొన్నారు ఎంపిక కాబడిన వారికి రూ.11,000 వేతనంతో పాటు కుటుంబ సభ్యులకోసం ఎంప్లాయి స్టేట్ ఇన్సూరెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. హైదరబాద్ లోని ప్రఖ్యాత విశ్వ విద్యాలయం నుండి ఉచిత ఉన్నతవిద్య(బీఎస్సీ కెమిస్ట్రీ) స్పోన్సర్ చేయ నున్నట్లు,మొదటి రెండు సంవత్సరాలకు సబ్సిడీ వసతి , క్యాంటీన్ సౌకర్యంఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు ఉందని తెలిపారు.పైన పేర్కొన్న అర్హతలు కలిగిన అభ్యర్థులు 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, పదవ తరగతి, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్స్ , ఆధార్ కార్డ్ జిరాక్స్, ఒరిజినల్ తీసుకోని జ్యోతి వొకేషనల్ జూనియర్ కాలేజీ హైదరాబాద్ రోడ్ నల్గొండ నందు నేడు ఉదయం 9:30 గంటలకు ఇంటర్వ్యూ కు హాజరు కావాలని, ఉదయం 10:00 గంటల తర్వాత వచ్చే అభ్యర్థులు ఇంటర్వ్యూ కిఅనుమతించబడరని స్పష్టం చేశారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 7075986130, 7095612963, 9849003379 లను సంప్రదించాలని ఆమె ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

ఆలగడపలో పోషణ అభియాన్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని ప్రకాష్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ అభియాన్ మాసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ మమత మాట్లాడుతూ పోషకాహారం కలిగిన పండ్లు, కూరగాయలను, ఆకుకూరలను ఎక్కువగా వినియోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సూచనలను సలహాలు పాటించాలని తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం గురించి జరిగింది. మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని, తర్వాత ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధాహారం ఇవ్వాలన్నారు. స్థానికంగా లభించే ఆహార పదార్థాల అవశ్యకతను సూపర్వైజర్ మాధవి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్ షాహిన్, యాదమ్మ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో దున్నపోతు మృత్యువాత

నవతెలంగాణ- మునుగోడు



కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో దున్నపోతు మృత్యువాత పడిన సంఘటన మంగళవారం మండలంలోని చీకటి మామిడి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు కోన్ రెడ్డి గణేష్ తెలిపిన వివరాల ప్రకారం రోజువారీగా మేత వేసేందుకు వెళ్లిన దున్నపోతుకు ప్రమాదవశాత్తు కరెంట్ తీగ తాగడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు . సుమారు లక్ష రూపాయల విలువ గల నష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు .

చండూరు రెవెన్యూ ఏర్పాటు పై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్



నవతెలంగాణ- చండూరు

నియోజకవర్గం ఉప ఎన్నికలో ఇచ్చిన హామీ హామీ ప్రకారం చండూర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటగండ్ల జగదీశ్వర్ రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కృషి మేరకు చండూరు చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ ఆధ్వర్యంలో చండూర్ మున్సిపాల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న సీఎం కేసీఆర్ చిత్రపటానికి పలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ,ఎఫ్ఎస్ సి ఎస్ చైర్మన్ కోడి సుష్మ వెంకన్న , గ్రంథాలయ చైర్మెన్ తెలుకుంట్ల రాజకుమారి శేఖర్, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ , చొప్పరి వారిగూడెం సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు , మండల యువజన సంఘం అధ్యక్షులు ఉజ్జని అనిల్ రావు ,మొగుదాల వెంకన్న పున్న ధర్మేందర్ పాల్గొన్నారు.

బోనాల పండుగను ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ- చిట్యాల టౌన్

ఈ నెల7న జరిగే బోనాలు, గోకుల అష్టమి పండుగలను ఘనంగా జరుపుకోవాలని సందర్భంగా మంగళవారం చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కులవృత్తుల వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బోనాల పండుగను చిట్యాల ప్రజలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కౌన్సిలర్లు ,కో ఆప్షన్ నెంబర్లు, పట్టణ ప్రముఖులు, కుల వృత్తుల వారు పాల్గొన్నారు.

గౌడ సంఘం కుర్చీల బహూకరణ

నకిరేకల్: మండలంలోని నోముల గ్రామ గౌడ సంఘానికి డాక్టర్ సందీప్ చౌదరి ఆర్థిక సహకారంతో ఆ సంఘం ఉపాధ్యక్షులు కొప్పు వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం 25 ఫైబర్ కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గుండగోని జంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఎరకల అంజయ్య గౌడ్, నాయకులు బాదిని యాదయ్య, బాధిని సోమయ్య, బాధిని రాము, భూపతి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడంలో మహిళలదే కీలక పాత్ర

- కాంగ్రెస్ పార్టీ మహిళా కో-ఆర్డినేటర్లు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ మహిళా కో-ఆర్డినేటర్లు షాహిన్, శాంతా ఫిలిప్స్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అధ్యక్షతన మండల, నియోజకవర్గ మహిళా కో-ఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమాలు,మహిళ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం, నియోజకవర్గ,మండల కో-ఆర్డినేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి ఈ సందర్భంగా పలువురిని మండల మహిళా కో-ఆర్డినేటర్లుగా నియమించారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎగ్గడి సుజాత, జిల్లా కార్యదర్శి బి. సుజాత, నల్లగొండ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, నియోజకవర్గ, మండల కో-ఆర్డినేటర్లు పన్నాల రంగమ్మ, పానుగోతు నారాయణమ్మ,సువర్ణ,లలిత, రంగమ్మ,పద్మ, జాను, అస్రభి చాన్, జ్యోతి ,అంజమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



12న అదనపు జిల్లా కోర్టు ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్‌కు నూతనంగా మంజూరు చేయబడిన ఆదనపు జిల్లా కోర్టును సెప్టెంబర్ నెల 12వ తేదీన వర్చువల్ పద్ధతిన ప్రారంభించుటకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనుమతులు మంజూరు చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాములరామిరెడ్డి అధికార ప్రతినిధి కాలువ శ్రీనివాసరావు తెలిపారు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇన్‌స్ట్రక్చర్ రిజిస్టర్ ఎన్.నర్సింహారావు ఉత్తర్వులు జారీ చేసినట్లు వారు తెలిపారు ప్రారంభోత్సవ ఏర్పాట్ల గురించి బుధవారం బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు హుజూర్నగర్ కు అదనపు జిల్లా కోర్టుకు అనుమతి మంజూరు చేయడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా అవిలమల్లు పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-మద్దిరాల

కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు జన్మదిన వేడుకలను ఆ పార్టీ కార్యకర్తలు మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వించుకున్నారు.ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాలు సుమతి వెంకన్న యాదవ్, మండల ప్రధానకార్యదర్శి కసనబోయన లింగయ్య,జిల్లా నాయకులు ఆవుల రామ్మూర్తి, గజ్జి యాకయ్య ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు కూజా ఎల్లేష్,మెడుదుల మహేష్ పాల్గొన్నారు.





పెన్‌పహాడ్‌లో..

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.యాకుబ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఈ విషయమై ఆశాలు నిర్వహించిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి సుప్రీంకోర్టు జీవో ప్రకారం నెలకు రూ.26వేలిస్తానని సీఎం హామీ ఇచ్చి నేడు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.వారికి ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు.హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పీఏడీఎల్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమా, ప్రమీల, భవాని, సుజాత, వెంకటరమణ, సుధా, లలిత, సైదమ్మ సుగుణ, ఈశ్వరమ్మ మంగమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ నరసమ్మ, ధనలక్ష్మీ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: ఆశావర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వైద్యాధికారి స్రవంతికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయినరవి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు చినపంగి నర్సయ్య, ఆశాలు గోవర్ధన, నాగలక్ష్మి, కనకమ్మ, నీల, సుజాత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మోతె శాఖ కార్యదర్శిగా పెద్ద శ్రీను

నవతెలంగాణ-మోతె



సీపీఐ(ఎం) మోతె గ్రామ శాఖ కార్యదర్శిగా దోసపాటి పెద్దశ్రీను సోమవారం జరిగిన జనరల్ బాడీలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్న పాలకులు పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



కేవీపీఎస్ రాష్ట్ర విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 9 వ తేదిన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కేవీపీఎస్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్య వహిస్తుందన్నారు. ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి సక్రమంగా ఇవ్వలేదన్నారు. దళిత బందును అధికార పార్టీ కార్యకర్తల బందుగా చేసిందని విమర్శించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దళితబంధుపై విడుదల చేసిన జీవో ప్రకారం కలెక్టర్లకు అధికారాలు ఇచ్చిన ఆచరణలో మాత్రం అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెప్పిన వారికి దళితబంధు ఇస్తున్నారని విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా నాయకులు సుధాకర్, సైదులు, రమణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు

- భారతీయతాత్విక దృక్పథాన్ని ప్రపంచదేశాలకు అందించిన సర్వేపల్లి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

భారతీయ తాత్విక దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు అందించిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని, సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన గురు పూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన అరుదైన ఘనత సర్వేపల్లి సొంతమన్నారు.రాష్ట్రపతిగా కంటే తత్వవేత్తగానే ఆయన ప్రపంచానికి ఎక్కువగా పరిచయం అన్నారు.సర్వేపల్లి బాట లోనే విద్యారంగం లో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడమే కాకుండా.. పెను మార్పులు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.అనంతరం ఉపాధ్యాయ వృత్తిలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులను మంత్రి సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్,కలెక్టర్ వెంకట్రావ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్, వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పట్టా పాస్‌పుస్తకాలివ్వాలని ధర్నా

నవతెలంగాణ-మద్దిరాల

మద్దిరాల మండలంలో జన్నారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి భూస్వాముల వద్ద కొనుగోలు చేసిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం మద్దిరాల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మూరగుండ్ల లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీలింగ్ యాక్ట్ పూర్వం జన్నారెడ్డి భూస్వాముల పట్టా భూములు తాతలు, తండ్రులు నాడు కొనుగోలు చేసి నేటి వరకు కాస్తు,కబ్జాలలో ఉండి సేద్యం చేసుకుంటున్నా రైతులకు నేటి వరకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు.ఈ భూములను కొనుగోలు చేసుకున్న రైతులు అత్యధికులు ఎస్సీ,ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద రైతులు ఉన్నారన్నారు.రైతులందరికీ కలిసి కోర్టుకు వెళ్లడం మూలంగా అర్హులను గుర్తించి పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని కోర్టు చెప్పినప్పటికీ రెవిన్యూ అధికారులు నేటికీ పట్టా పాసు పుస్తకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి,



వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసుసత్యం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తొట్ల ప్రభాకర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులుకల్లేపల్లి భాస్కర్,నాయకులుఆకుల లింగయ్య, మూరగుండ్ల నారాయణ, రేసు వెంకన్న, పప్పుల వెంకటేశ్వర్లు, మోడీ కమలమ్మ, రామనర్సమ్మ, కాసం రాజయ్య, బొబ్బిలి మీనయ్య ఉబ్బని వీరయ్య రామ్మూర్తి, పులసరి వెంకట ముత్యం బత్తుల రవి, బోనగిరి లింగయ్యతదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ పరిధిలోని (మాలిపురం) పద్మశాలి కాలనీ లో పద్మశాలి కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యే డా:గాదరి కిషోర్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మండలపరిధిలోని పద్మశాలీలు వారిని ఘనంగా సత్కరించి సన్మానించి పద్మశాలి కమ్యూనిటీ భవనాన్ని కేటాయించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజినీ రాజశేఖర్,వైస్‌చైర్మెన్ రఘునందన్ రెడ్డి,నాయకులు శోభన్‌బాబు,కొమ్మినేని సతీష్, పద్మశాలి సంఘం తుంగతుర్తి నియోజక వర్గఅధ్యక్షుడు పొన్నం వెంకన్న,తిరుమణి యాదగిరి, మొడేపు వీరయ్య,సందీప్‌నేత, వంగాల దానయ్య, వంగరి బ్రహ్మం నేత,మద్దూరి ఉమేష్, ఎలే శ్రీనివాస్, వంగరి సోమకృష్ణ,మద్దూరి వెంకటయ్య,మద్దూరి శంకరయ్య, మద్దూరి కృష్ణ మూర్తి, వంగరి సోమయ్య,మంచే అంబదాస్,వీరబత్తిని మల్లయ్య, మామిడాల వెంకన్న, వెంగలి మధు,చిలుకమారి జయ రాములు,మద్దూరి శేఖర్,వంగరి కిషన్,పొట్టబతుల శంబయ్య, కస్తూరి కృష్ణమూర్తి, ఎనగందుల శ్రీకాంత్,పొన్నం వెంకన్న, దుస్సా వేణు గోపాల్,సుంకి వీర స్వామి,వీరబతిని మురళి,కోట రాములు,కోట సిద్ధి రాములు ,మద్దూరి విజయ,వంగరిగీత,శశిరేఖ,మద్దూరి సోమక్క,మద్దూరి వెంకటమ్మ, మంచే దీపిక, వంగరి ప్రమీల,చిలుకమారి పద్మ, చిలుకామరి సునీత, మద్దూరి ఇందిర ,మామిడాల ఉమ,ఎంగందుల యశోద,పొట్టబతిని అనసూర్య,వీరబతిని మల్లమ్మ,చిలుకమారి మధురమ్మ,కోట లక్ష్మి, దుస్సా కళమ్మ,కస్తూరి సోమక్క,తదితరులు పాల్గొన్నారు.

రూ.1.85కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

తిరుమలగిరి పట్టణంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.7వ వార్డులో రూ. కోటితో డ్రయినేజీనిర్మాణపనులకు శంకుస్థాపన, మార్కెట్ యార్డులోరూ.2 కోట్లతో వెజ్ ,నాన్‌వెజ్ మార్కెట్ భవన నిర్మాణపనులకు శంకుస్థాపన, రూ.3 కోట్లతో ఆడిటోరియం భవన నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. 9వ వార్డులో రూ. కోటితో స్లాబ్‌కల్వర్ట్ నిర్మాణపనులకు శంకుస్థాపన, 10వ వార్డులో రూ.15 లక్షలతో ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఒకటో వార్డు ఈదులపర్రే తండా పరిధిలో సూర్యాపేట-జనగాం రహదారిపై రూ.25 లక్షలతో మున్సిపాలిటీ స్వాగత ద్వారం నిర్మాణపనులకు శంకుస్థాపన, 2వ వార్డులో బీసీ హాస్టల్‌లో నూతనంగా నిర్మించిన ప్రహరీని ప్రారంభించారు. రూ.15 లక్షలతో శాలివాహన కమ్యూనిటీహాల్ భవన నిర్మాణపనులకు శంకుస్థాపన చేసి, 5వ వార్డులో రూ.15 లక్షలతో పద్మశాలి సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణపనులకు శంకుస్థాపన మరియు అనంతరం 8వ వార్డులో రూ.15 లక్షలతో బుడగ జంగాల కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 45 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రియాంక, మున్సిపల్ చైర్‌పర్సన్‌పోతరాజు రజని రాజశేఖర్, వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా కల్యాణలక్ష్మీ పథకం

రాష్ట్రంలో రాజకీయకియాలకతితంగా పేదింటి ఆలబిడ్డలను ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దమనస్సుతో ఆలోచించి కల్యాణలక్ష్మీ పథకాన్ని అమలు చేశారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, పీఏసీఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అబ్దుల్ షేక్ అజీత్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు.నడిగూడెంమండలం జెడ్పీహెచ్ఎస్ ఒల్లాపురం గ్రామనికి చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు అబ్దుల్ షేక్ అజీత్‌కు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం అవార్డు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు కుటుంబసభ్యులు,బంధువులు,రైతుసమన్వయ సమితిజిల్లా నాయకులు,బీఆర్ఎస్ నాయకులు రజాక్ అభినందనలు తెలిపారు.అబ్దుల్ షేక్ అజీత్ పేద విద్యార్థులకు పుస్తకాలను కూడా పంపిణీ చేశారు.





నిత్యావసరాల ధరలను అదుపు చేయడంలో పాలకులు విఫలం

నవతెలంగాణ-మఠంపల్లి

నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్ విమర్శించారు.మంగళవారం పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని పేదలందరికీ వర్తింపజేయాలని, రేషన్‌కార్డ్ ఇవ్వాలని కోరారు.గిరిజనులకు గిరిజనబంధు ఇవ్వాలని,రైతులకు రుణమాఫీ తోసహా వడ్డీ మాఫీ చేయాలని,ఆగిన పోడుభూములపట్టాలివ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండ కార్యదర్శి మాలోతు బాలునాయక్, సీనియర్ నాయకులు



పెన్‌పహాడ్‌లో..

...రెడ్డి, సీపీఐ మండలకార్యదర్శి అమరలోపు పున్నయ్య, సీఐటీయూ మండలకన్వీనర్ రన్‌మియా, మండల కమిటీ సభ్యులు బి.శంభయ్య, పొడిచెట్టి రాము,ఆర్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మోతె: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడంలో విఫలమయ్యాయని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు విమర్శించారు. మండలకేంద్రంలో ఆపార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల



మద్దిరాలలో..

కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు జీఎస్ చర్లపల్లి మల్లయ్య, గ్రామకార్యదర్శి దోసపాటి పెద్దశ్రీను, జిల్లాపల్లి నాగయ్య, దోసపాటి నాగయ్య, మేకల పుష్ప, ఎ.వెంకటయ్య పాల్గొన్నారు.

మద్దిరాల: పెరుగుతున్న అధిక ధరలు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి విమర్శించారు.మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేకవిధానాలకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసీల్దార్ అమీర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి,మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల కమిటీ సభ్యులు బొబ్బిలి మీనయ్య, వీరయ్య, వెంకటముత్యం లింగయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: పెరుగుతున్న నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు విమర్శించారు.మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చిన్నపంగి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా బాండావత్ సైదానాయక్

నవతెలంగాణ-నేరేడుచర్ల



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీనియర్ నాయకులు నేరేడుచర్ల మండలం సోమవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండావత్ సైదులునాయక్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిచేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా మంగళవారం నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.కృష్ణయ్య, బి.అక్కయ్య బాబు, సీనియర్ నాయకులు నర్సింహారావు, కట్ట వెంక టేష్ రావు, వెంకటనర్సయ్య అభినందనలు తెలియజేశారు.

రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో లబ్ధిపొందిన రైతులందరూ నల్లగొండ డిస్ట్రిక్ట్ కోపరేటివ్ బ్యాంక్ సూర్యాపేట బ్రాంచ్ (గడ్డమీద బ్యాంక్) నందు బుధవారం నుండి రైతులు తమ యొక్క క్రాప్‌లోను రెన్యువల్ చేసుకుని మాఫీ డబ్బులు తిరిగి పొందాలని మరింత సమాచారం కోసం చివ్వెంల కోఆపరేటివ్ సొసైటీలో సంప్రదించాలని పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అస్తిత్వం హైదరాబాద్ ఎన్జీవో సౌజన్యంతో అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో సూర్యాపేట మండలపరిధిలోని మంగళవారం కేసారం మండల ప్రాథమికోన్నత పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను అక్షర ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు బత్తుల దామోదర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తకాలు పాఠశాల విద్యార్థుల మనోవికాసానికి పిల్లలలో నైతికవిలువ వలన చదవడం సృజనాత్మకతతో చదువు పట్ల అభిరుచి పెంపొందించడానికి తోడ్పడతాయన్నారు.అనంతరం పాఠశాల హెచ్ఎం నాగయ్య మాట్లాడుతూ పాఠశాలలోని పేద విద్యార్థులకు విద్యార్థుల విజ్ఞాభివృద్ధికి తోడ్పడేలా పుస్తకాలు అందజేసిన అస్తిత్వం ఎన్జీవో హైదరాబాద్‌తో పాటు అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారికి పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల,నాగమణి పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేటలోని మినీ ట్యాంక్‌బండ్ సద్దుల చెరువులో గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు సూర్యాపేట టౌన్ ఎస్సై సైదులు తెలిపారు. సుమారు (60) వృద్ధుడి మృతదేహం చెరువులో ఉండడం స్థానికులు గుర్తించి సమాచారం అందించారు.ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీకి తరలించారు.ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే టౌన్ ఎస్సై సైదులు8712582352, పట్టణ సీఐ రాజశేఖర్ 8712686005 సమాచారం అందించాలన్నారు.ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏడోవార్డులోని బుడగ జంగాలకాలనీలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ మందడి పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ కందుకూరి లక్ష్మయ్య కోశాధికారి లయన్ డాక్టర్ గాదరబోయిన సురేష్ యాదవ్, లయన్స్ క్లబ్ సభ్యులు కాకి వెంకట్‌రెడ్డి, రామచంద్రగౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, అయితే శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ జనగర్జన సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బీసీ సంక్షేమసమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే బీసీ జన గర్జన సభను విజయవంతం చేయాలనీ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బొల్క వెంకట్ యాదవ్, ప్రముఖ వైద్యులు వూర రామ్మూర్తియాదవ్ పిలుపునిచ్చారు. మంగళవార స్థానిక మహాత్మాజ్యోతి రావు పూలె విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ నాయకులు ముషం రవికుమార్, బెంజారపు రమేష్, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు గుండాల సందీప్, పేర్ల గిరి, మస్కాపురం ప్రవీణ్, సిద్ధి రాము, సతీష్,జటంగి ఫణి యాదవ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



పీహెచ్‌సీని తనిఖీ చేసిన అదనపుకలెక్టర్

నవతెలంగాణ-నూతనకల్

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షాకాలంలో దోమలు తీవ్రత ఉండి అనేక వ్యాధులు ప్రబలుతున్న సమయంలో ఆరోగ్య కేంద్రంలోని పరిశుభ్రతను పాటించకుంటే ఎలా అని సిబ్బందిని ప్రశ్నించారు.రోగులకు వైద్యసిబ్బంది చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు 100కు పైగా ఓపీతో పాటు ప్రసవాల సంఖ్యను కూడా పెంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, సర్పంచ్ తీగల కరుణాశ్రీ గిరిధర్‌రెడ్డి,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుప్రజారెడ్డి, మండల వైద్య అధికారిణి ఆశ్రిత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

బుధవారం | సెప్టెంబర్ 05,2023 | www.navatelangana.com

చంద్రకళకు నివాళులు

నవతెలంగాణ-చౌటుప్పల్

ఎస్ఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి సాతిరి మనోజ్ తల్లి చంద్రకళ దశదినకర్మ మంగళవారం మండలపరిధిలోని దామెర గ్రామంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్ హాజరై చంద్రకళ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి ఎమ్‌.డి.ఖయ్యుమ్‌పాషా, ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, నాయకులు ఎమ్‌.డి.ఖాసీమ్, సాతిరి వంశీ పాల్గొన్నారు.



ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ భృతి ఇవ్వాలి

నవతెలంగాణ-గుండాల

దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి,నిరుద్యోగ భృతి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.మంగళవారం సీపీఐ(ఎం) జాతీయ కమిటీ పిలుపు మేరకు గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ జలజ కుమారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు గత ఎన్నికల ముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) గుండాల మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,ఎండి.ఖలీల్,అంజయ్య,సైదులు,సోమయ్య పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

- **రాకపోకలకు అంతరాయం**

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రెండు రోజుల నుండి జంట నగరాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం జూలూరు రుద్రవెల్లి బ్రిడ్జి నీరు ప్రవహిస్తుండడంతో స్థానిక తహసీల్దార్ మీరాబాయి ఎస్సై విక్రం రెడ్డి రహదారి క్లోజ్ చేసి ప్రయాణికులకు వెనకకు మళ్లించారు వాహనాలను కపురాయిపల్లి, పెద్ద రావులపల్లి నుండి బీబీనగర్ మళ్లించారు, ప్రయాణికులు రెండు మూడు రోజులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా ఎవరు బయటికి రావద్దని తెలియజేశారు. భద్రత సిబ్బందిని అక్కడ ఏర్పాటు చేశారు పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ పైళ్ల శేఖర్ రెడ్డి ఇప్పటివరకు నెరవేర్చలేదని బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే ఇలాంటి ఇబ్బందులు వచ్చేటి కావని పోచంపల్లి నిత్యం వేలాదిమంది యాదాద్రి జిల్లాకు బీబీనగర్ ఆసుపత్రికి చాలామంది ఈ రోడ్ల ప్రయాణం చేస్తుంటారు భారీ వర్షాల వల్ల ప్రయాణాలు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రయాణం చేయాలంటే పెద్ద రావుల పెళ్లి, బట్టు గూడెం, పిల్లాయి పల్లి ఆయా గ్రామాల నుండి ప్రయాణంచేయాల్సి వస్తోంది. ఏండ్లు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పనులు సాగడం లేదు. గత ఎన్నికల్లో పోచంపల్లి బీబీనగర్ డబుల్ రోడ్డు వేయిస్తానని చెప్పి ఏండ్లు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పనులు మాత్రం నిలిచిపోయాయి. రోడ్లు గుంతలు పడడంతో వాహనదారులకు తీవ ఇబ్బందులు పడుతూ యాక్సిడెంట్లు అవుతున్నాయి. రాత్రి సమయాల్లో రావాలంటే ప్రాణాలను గుప్పట్లు పెట్టుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.



వలిగొండలో...

వలిగొండరూరల్ : హైదరాబాద్ లో కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని సంగెం సమీపంలోని మూసి వంతెనపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. వంతెనపై బ్రిడ్జి దెబ్బతినడంతో పైనుండి ప్రహవించే నీటివల్ల ప్రయాణికులకు ప్రమాదాలు సంభవిస్తాయని రాకపోకలను అధికారులు నిలిపివేసి పోలీస్ గస్తీ ఏర్పాటుచేశారు.స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై ప్రభాకర్ పరిస్థితిని పరిశీలించారు.

బీబీనగర్ : గత రెండు రోజులుగా హైదరాబాద్ జంట నగరాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మూసినది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో మండలంలోని రుద్రవెల్లి మూసీ బ్రిడ్జి వద్ద వరద ప్రభావం భారీగా ఉండడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు బీబీనగర్-పోచంపల్లి వెళ్లే రాకపోకలకు ను పూర్తిగా నిలిపివేశారు. బ్రిడ్జి రెండు వైపులా ముళ్లకంచె , భారీకేడ్ లను ఏర్పాటు చేశారు.

భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా ముసర్లు కురుస్తున్నాయి. ప్రజల ప్రయాణానికి ఆటంకం కలుగుతున్నాయి. విద్యుత్ సరఫరా కు పలు మార్లు అంతరాయం కలుగుతున్నాయి.

మతోన్మాద బీజేపీని గద్దెదించాలి

- **సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి**

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను నిరసిస్తూ మంగళవారం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందన్నారు.రాజ్యాంగ సంస్థలైన ఈడి,సిబిసి,ఐడి,ఎన్నికల కమిషన్, పార్లమెంటరీ కోర్టులను తమ జేబు సంస్థలుగా వాడుకొని ప్రజాస్వామ్యాన్ని కూనీచేస్తుందన్నారు.ధరలు విపరీతంగా పెంచి సామాన్య జనంపై మోయలేని భారాలు వేసిందన్నారు.డిజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచేసిన నరేంద్ర మోడీ సబ్కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ఏటా కోటి ఉద్యోగాలు అన్న మోడీ ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేశారన్నారు. అరులైన వారందరికీ రేషన్ కార్డులు,వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జనిగల నరసింహ,ఉప్పలపల్లి బాలకృష్ణ, గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, గుండు లింగస్వామి,మారయ్య,బద్దం నర్సిరెడ్డి,డివైఎఫ్ఐ బాధ్యులు సురివి శ్రీకాంత్,గుండు సుధాకర్,గుండు దశరథ, సురివి రామాంజనేయ,గుండు జంగయ్య, బద్దం జగాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వీపర్స్‌కు కనీస వేతనమివ్వాలి

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రభుత్వ తాసిల్దార్, కలెక్టరేట్ కార్యాలయాల్లో స్వీపర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు జిల్లాలో పనిచేస్తున్న స్వీపర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ అదనపు కలెక్టర్ భాస్కర రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ తాహసిల్దార్, ఆర్డిఓ, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో స్వీపర్లుగా గత 35 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని నేటికీ 1500 కూడా వారికి కనీస వేతనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కౌసల్య ,జిల్లా నాయకులు రేణుక,శంకరమ్మ భాగ్యమ్మ, లక్ష్మి ,తేజ, చంద్రకళ, అంజమ్మ, బాలమణి పాల్గొన్నారు.



సమాజంలో నాయీబ్రాహ్మణుల కృషి ఎనలేనిది

- **టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-రాజపేట

సమాజంలో నాయీబ్రాహ్మణుల కృషి ఎనలేనిదని వారి పాత్ర క్రియాశీలకమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సుమారు 80 మంది నాయి బ్రాహ్మణులకు కటింగ్, షేవింగ్ కిట్లను పంపిణీ చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన నాయి బ్రాహ్మణులకు వృద్ధాప్య పింఛను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజంలో నాయి బ్రాహ్మణుల పాత్ర ఎనలేనిది అని కొనియాడారు. వ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నేమిల మహేందర్ గౌడ్, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్ రెడ్డి ,మండల యువజన విభాగం అధ్యక్షులు ఇంజ నరేష్, జిల్లా నాయకులు బాలరాజు గౌడ్, రాంజీ నాయక్, విట్టల్ నాయక్, రంగ నరేష్, డంకెన్ భాస్కర్ గౌడ్, ఐరేని నవీన్ కుమార్, బసవయ్య, బాల మల్లేశం , వీరయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.





కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చేయాలి

- **రోజు వేతనం రూ. 800 నిర్ణయించి అమలు చేయాలి**
- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వ్యవసాయ కార్మికుల కోసం 1948లో తీసుకొచ్చిన కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రస్తుత ధరలకనుగుణంగా చట్టాన్ని సవరించాలని, కనీస వేతనం రోజు కూలీ 800 వందల రూపాయిలుగా నిర్ణయించి అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చేయాలని కోరుతూ భువనగిరి మండల తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు ,సామాజిక, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయవలసిన అవసరం ఉన్నా ప్రభుత్వము దాన్ని ఐదు సంవత్సరాలకు మార్పు చేసి అమలు చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనీస కూలీ వ్యవసాయ రంగంలో, ఉపాధి హామీలో 800 రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జియంపియస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలువేరి ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్, మండల నాయకులు వల్దాసు అంజయ్య , సిలువేరు బిక్షపతి, రచ్చ గోపాల్, సిద్దుల వెంకటేష్, మచ్చ రామకృష్ణ, సిద్ధయ్య, లక్ష్మయ్య, మైసయ్య పాల్గొన్నారు.

గురువుల తపన చాలా గొప్పది

- **ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

విద్యార్థులకు జ్ఞానం ఇవ్వాలనే గురువుల తపన చాలా గొప్పదని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం నుండి చంద్రయాన్ గొప్ప ప్రయోగాన్ని సాధించడం జరిగిందని, దీని వెనుక గురువులు అందించిన విజ్ఞానం ఉందని, ఎవరు ఏ స్థాయిలో ఉన్నా గురువే కారణమని అన్నారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో టెక్నాలజీ పెరిగినందున విద్యార్థులకు ఇంకా మెరుగైన రీతిలో బోధన చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. 31 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిసి సరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.



అధికధరలతో, సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

నవతెలంగాణ-బొమ్మలరామారం

పేద ప్రజలు ఏమి కొనలేని విధంగా, అధిక ధరలతో, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయని, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. ఈ సదర్భంగా మాట్లాడుతూ..అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, ఇచ్చిన అమలు చేయక పోగా, %+ూ% పేరుతో, నిత్యావసరాలైన, కూరగాయలు, ఉప్పు, పప్పు, పాలు లాంటి , వాటిపై పన్నులు వేసి, సామాన్య ప్రజలు ఏమి కొనలేని పరిస్థితి కల్పించిందని విమర్శించారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్, ధరలు పెంచి, పేదప్రజల బ్రతుకులను బ్రష్టు పట్టించారని, అన్నారు. ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసి కూలీల కడుపు కొట్టిందని, కార్మిక వ్యతిరేక చట్టాలతో కార్మికులను రోడ్డున వేసిందని రైతులకు మద్దతు ధర, తొంగలో తొక్కిందని, మోడీ ప్రభుత్వం, ఈ తొమ్మిదేళ్ళ పాలనలో, ప్రజలను, కార్మికులను, రైతులను, అనేక ఇబ్బందులకు గురిచేసిందని, విమర్శించారు.రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు, కాంట్రాక్ట్ వ్యవస్థే ఉండదన్న ముఖ్యమంత్రి, ఏ ఒక్క కార్మికుని పర్మినెంట్ చేయకుండా, అన్ని వర్గాల కార్మికులను మోసం చేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలపై జరిగే పోరాటాలలో ప్రజలు కలసి రావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, బ్రహ్మాచారి, మైలారం, లక్ష్మయ్య, ముక్కల పుల్లమ్మ ,ఎల్లయ్య, కుమార్, మల్లేష్ ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



ఇస్మాయిల్‌కు ఘననివాళి

నవతెలంగాణ-భువనగిరి

ఐలూ జిల్లా కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ 40 రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం బార్ ప్రెసిడెంట్ నాగారం అంజయ్యనివాళు లర్పించారు. ఆయన ప్రజల కోసం చేసిన సేవలు క్లైంట్ల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంటు నాగారం అంజయ్య,జిల్లా ప్రధాన ఇన్చార్జి న్యాయమూర్తి మారుతీ దేవి, మురళి మనోహర్, దశరథ రామయ్య, నాగేశ్వరరావు, ఐలు రాష్ట్ర నాయకులు వేణుగోపాల్ అనంతల శంకరయ్య ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, పీపీలు ఏజీపీలువంచ దామోదర్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, జూకంటి రవీందర్,బాబూరావు, పైల లింగారెడ్డి బొబ్బల కేశవరెడ్డి శ్రీకాంత్ , బీజేపీరాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి,కొడుకు నెహల్, అహ్మద్ ఎండి అప్రోచ్ ఖాన్ రహీం, బార్ కార్యదర్శి చింతల రాజశేఖర్ రెడ్డి, కె మల్లేష్, సాంస్కృతిక కార్యదర్శి బొల్లపెల్లి కుమార్, బొడ్డు కిషన్, నరసింహ యాదవ్, మల్లేశ్వర్, సిద్ధి రాములు,రేణుక ,రజిని చిన్ననాటి స్నేహితులు గద్దె నరసింహ కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ మాటూరు బాలరాజు, దండు పద్మారావు, కృష్ణ, శీనుపాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేయాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలను కోరుతూ ఆలేరు పట్టణంలో మంగళవారం అఖిలపక్ష సమావేశం షాదీ ఖానా ,వై ఎస్ ఎన్ గార్డెన్లో నిర్వహించారు. సందర్భంగా ఆయా పక్షాల నాయకులు మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఇస్తున్నామని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వ వి పాలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారన్నారు. ప్రకటించి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అతి, గతి లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ వ్యాపార సంఘాల నాయకులు మొరిగాడు.చంద్రశేఖర్, ఎంఎ. ఇక్బాల్,జూకంటి. పౌల్,చెక్క.వెంకటేష్, బెజాడి. కుమార్, పసుపు నూరి. వీరేశం , బాంబే. రవి , ఎండి.సలీం, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి**
- **భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్**

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సహకారంతో భువనగిరి మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ అన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సమావేశం మందిరంలో నిర్వహించగా, ఎంపీపీ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వం అనేక రకాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించాలని కోరారు. జెడ్పిటిసి సూబ్బురు బీరు మల్లయ్య మాట్లాడుతూ అధికారులు ఏ సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని వచ్చే జనరల్ బాడీకి ఆ సమస్య సభ దృష్టికి రాకుండా చూడాలని కోరారు. భువనగిరి ఎంపీడీవో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కొంతమందికి డబ్బులు రాలేదని ప్రజాప్రతినిధులు సూచించగా పోస్టల్ డిపార్ట్మెంట్ వారితో ఉపాధి హామీ టెక్నికల్ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. రెడ్డి నాయక్ తండా సర్పంచ్ మంజు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు సరిగా పనిచేయడం లేదని, గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన లూజ్ లైన్ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. రావి పహాడ్ తండా నుంచి జంపల్లి వరకు రోడ్డు సరిగా లేదని బాగు చేయించాలని కోరారు. వడపర్తి సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సమస్యల కాలంగా గ్రామ పంచాయతులకు ఇలాంటి నిధులు ఇవ్వడం లేదని, అరకొర నిధులు వస్తే ట్రాక్టర్ కిస్తులకే సరిపోతున్నాయని, కరెంట్ బిల్లులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అనాజిపురం ఎంపీటీసీ (సిపిఎం నాయకురాలు) గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఎదునూరి ప్రేమలోత మల్లేశం మాట్లాడుతూ రేషన్ కార్డులు, పెన్షన్ల గురించి అడిగారు. అనాజిపురం రోడ్డు పక్కన కాలువ వద్ద కల్వర్టును రిపేర్ చేయించాలని కోరారు. తాజ్ పూర్ సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీరు గ్రామానికి సరిగ్గా రావడం లేదని అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంత తారం సర్పంచ్ చిందమ్ మల్లికార్జున మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన గేదె చనిపోయింది అన్నారు. ఎంపిటిసి పాశం శివానంద్ మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీరాజ్ రోడ్లు సరిగా లేవని బాగు చేయించాలని కోరారు. తుక్కాపురం అంగన్వాడి సెంటర్ నిర్వహణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సామల వెంకటేష్, ఎంపీటీసీలు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్, ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, కంచి లలిత మల్లయ్య, బొక్క కొండల్‌రెడ్డి, పాశం శివానంద్, సర్పంచులు చిందమ్ మల్లికార్జున్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, బొమ్మరేపు సురేష్ , అంకర్ల మురళీకృష్ణ, తంగేళ్లపల్లి కల్పనా శ్రీనివాసచారి, రెడ్డి నాయక్ తండా సర్పంచ్ మంజు నాయక్, పచ్చర్లపాడు తండా సర్పంచ్ రెడ్డి నాయక్, మండల అధికారులు మంజుల, సైదులు , పావని, ఎంఈఓ పాల్గొన్నారు.



మహాసభల హాజరైన చేనేత కార్మికులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నల్లగొండ జిల్లా కేంద్రంలో సోమవారం జరుగుతున్న చేనేత కార్మిక సంఘం రెండో రాష్ట్ర మహాసభలకు ఆలేరు చేనేత కార్మిక సంఘం సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చెన్న రాజేష్, రాజు, శ్రీధర్, వేణుగోపాల్ , చంద్రమౌళి, నాగరాజు, లక్ష్మినారాయణ, లక్ష్మీనారాయణ, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ ప్రసాద్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ ఇబ్రహీంపట్నంలో ఉద్యోగం చేసి బదిలీపై రాచకొండ పోలీస్ కమిషనరేట్ అంబర్పేటకు వెళ్ళు చిన్న సందర్భంగా తోడి సిబ్బంది ప్రసాద్ చేసిన సేవలను గుర్తించి మంగళవారం పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎస్సై సయ్యద్ రఫీ ,సిరాజ్, నాగేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు కోసం ధర్నా

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా,అంబేద్కర్ విగ్రహం వద్ద మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఏకపక్ష ధోరణిని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. దళిత బంధులో దగాపడ్డ దళితులు అంటూ ప్లకార్డ్స్ దర్శించారు.మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఏకపక్ష ధోరణిని నశించాలి,ఎమ్మెల్యే డౌన్ డౌన్,నారాయణపురం దళితులు చేసిన పాపం ఏమిటని,ఎమ్మెల్యే అనుచరులకే దళిత బంధు పథకమా అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కట్ట గాలిబ్ రోషన్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మా అంబేద్కర్ సంఘంపై వివక్ష చూపిస్తున్నాడని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ క్యాంస విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సైతం అంబేద్కర్ సంఘ నాయకులను ఆహ్వానించకుండా అవమానపరిచడని ఆరోపించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఏకపక్ష ధోరణిని మార్చాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు మందుగుల బాలకృష్ణ, గుండమల్ల మల్లేష్,ఈసం సైదులు, గుండమల్ల కృష్ణ,మందుగుల ధనరాజ్,వలిగొండ యాదయ్య,ఎం గాలయ్య,బిక్షం, తదితరులు పాల్గొన్నారు.



చందనలో గురుపూజోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన స్కూల్‌లో మంగళవారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతిగా సేవలు అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడారు. నాలుగు గోడల మధ్య నుండి సమాజాన్ని నిర్మించగల గొప్ప వ్యక్తి గురువు అన్నారు. విద్యార్థుల్లో నిక్షిప్తమైన కళలు, నైపుణ్యాలు వెలికితీసి వాటిని సానబెట్టడంలో గురువుల పాత్ర విశిష్టమైందన్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, అర్చన, జగదీశ్వర్, స్రవంతి, కవిత, చంద్రమౌళి పాల్గొన్నారు.



బీఎస్పీ సింహగర్జన సభ విజయవంతానికి సైకిల్ యాత్ర

పెద్దవూర:అక్టోబర్ ఒకటిన సాగర్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో బహుజన సింహగర్జన సభ ను విజయవంతం చేయడం కోసం చేపట్టిన బహుజన చైతన్య సైకిల్ యాత్ర రెండవ రోజుకు చేరింది.మంగళవారం మండలంలోని శిరసనగండ్ల గ్రామం నుండి బయలుదేరి పెద్దగూడెం గ్రామానికిచేరుకుంది ఈసందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేష్ మాట్లాడుతూ ఏ గ్రామంలో చూసినా వీధిలైట్లు సరిగా లేక రోడ్లు,మురికి కాలువలు లేక దోమల సమస్యలతోప్రజలు కొట్టుమిట్టాడుతూ ప్రజలు అనారోగ్యం పాలవు తున్నారని తెలిపారు.ఎక్కడ చూసిన రోడ్లు లేక గుంటలో నీళ్లు నిలిచి నరక యాతన పడుతున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో హామీలు తప్ప ఆచరణలేదని వచ్చే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితిని రాజకీయంగా సమాధి చేసి బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్సిరాం , సాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు,మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు కుక్కముడి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల సత్యనారాయణ, తరి రవి కుమార్,వలికి సుధాకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

చండూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతిష్టాత్మకంగా చండూరు మండలాన్ని ఐదు మండలాలకు రెవెన్యూ డివిజన్ గా గెజిట్ చేసినందుకు సీపీఐ(ఎం)మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.గతంలో మర్రిగూడ,నాంపల్లి మండలాలకు దేవరకొండ రెవెన్యూ డివిజన్‌గా ఉన్నందున ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.ఇప్పుడు చండూరు రెవెన్యూ డివిజన్ 5 మండలాలకు అతి దగ్గర ఉంటుందన్నారు.చండూరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వెంటనే ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అధికారులను, సిబ్బందిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.





బ్లాక్‌కు యూరియా

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- అడుగు మందు కొంటేనే యూరియా నంట

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పంటచేలు ఏపుగా పెరిగేందుకు వేసే యూరియా దొరకడంలేదు. ఎరువుల దుఖానాదారులు యూరియాను బ్లాక్‌కు తరలించి అధిక అధరలకు అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూరియా కోసం రైతులు షాపులచుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారు.

ఖరీఫ్ సాగుకు అనుకూలంగా ఈ సంవత్సరం మోస్తాదు వర్షాలు కురవడంతో రైతులు ముందస్తుగానే రోహిణి, మృగశిర, ఆరుద్ర, పెద్దపుషాల, చిన్న పుషల కార్తులలో రైతులు విత్తనాలు వేశారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని రైతులు ఈ యేడు పత్తి 12600 ఎకరాలు, వరి 5500 ఎకరాలు, కంది 52 ఎకరాలు, మిర్చి 300 ఎకరాలు, కూరగాయలు 45 ఎకరాల వివిధ రకాల పంటలను రైతులు సాగు చేస్తున్నారు. విత్తనాలు నాటి మొలకలు మొలవగా కార్తికి సరిపడా వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పంట పైర్లు ఎదుగుదల లేక పంట చేలు వాడిపోయాయి దెబ్బతిన్నాయి. గత రెండు రోజులు క్రితం కురిసిన వర్షాలకు పైర్లు కాస్త పచ్చబడడంతో పైర్లకు ఊపిరి పోసినట్లు అయ్యింది. దీంతో రైతులు తమ పైరును ఏపుగా పెరిగేందుకు కోసం యూరియా అడుగుమందు ఫర్టిలైజర్ బస్తాలను కొనుగోలు చేసేందుకు వివిధ గ్రామాలకు చెందిన రైతులు కొండమల్లేపల్లి పట్టణంలోని ఉన్నటువంటి ఫర్టిలైజర్ షాపుల వద్దకు వచ్చి అడుగుమందు, యూరియా కావాలని రైతులు అడుగుతునడంతో ఫర్టిలైజర్ షాపులలో డీఏపీ ,14 35 14, 20 20 0, 28 28 0, రకాల అడుగు మందు బస్తాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని యూరియా లేదని చెప్పడంతో రైతులు యూరియా కోసం రైతులు షాపులు అన్నిటిని తిరగగా ఎక్కడ చూసినా యూరియా లేకపోవడంతో రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ఎరువుల షాపుల నిర్వాహకులు ఎక్కువ అడుగు మందు బస్తాలు తీసుకుంటేనే ఒకటో రెండో యూరియా బస్తాలు ఇస్తామని చెప్తున్నారు. ఇదే అదునుగా మరికొన్ని ఫర్టిలైజర్ షాపుల నిర్వాకులు 270 రూపాయల యూరియా బ్యాగును 400 రూపాయలకు గుట్టు చప్పుడు కాకుండా బ్లాక్ లో రైతులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అదునుకు పంటలకు యూరియా వేయకపోతే పైర్లు పెరగక పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. కొండమల్లేపల్లి పట్టణంలో గత పది రోజులుగా యూరియా దొరకకపోవడంతో యూరియా కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎరువుల షాపుల నిర్వాహకులు రైతులకు ఎరువులను విక్రయించాలంటే షాప్ లో ఉండే ఈపాస్ మిషన్లో రైతు ఆధార్ కార్డుతో ఆన్‌లైన్‌లో మందు బస్తాల వివరాలను అప్లోడ్ చేసిన తర్వాతనే రైతులకు ఎరువు బస్తాలను విక్రయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ షాప్ నిర్వాహకులు ఎవరు కూడా పాటించకపోవడంతో షాపులలో యూరియా ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుందని అధికారులు అంటున్నారు. షాపు నిర్వాహకులను యూరియా ఎందుకు లేదని రైతులు అడగగ కంపెనీల నుంచి యూరియా వ్యాగిన్లు రావడంలేదని పైన కంపెనీల వద్దనే స్టాక్ లేదని చెప్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రైతులకు యూరియా కొరత సృష్టించకుండా సమయానికి అందుబాటులో దొరికే విధంగా చూడాలని బ్లాక్‌లో అధిక రేట్లకు అమ్మే వారి పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యూరియా లేక ఇబ్బందులు పడుతున్నాం
రైతు పంగ చంద్రయ్య గుమ్మడవల్లి



నేను ఈ సంవత్సరం పది ఎకరాల్లో పత్తి, ఒక ఎకరం వరి, రెండు ఎకరాలు మిర్చి పంటలను సాగు చేస్తున్నాను గత నెల రోజులుగా వర్షాలు లేక పత్తిపైర్లు పెరగక వాడిపోయి దెబ్బతిన్నాయి ఇప్పుడు కురిసిన వర్షానికి పత్తి పంటకు అడుగు మందు యూరియా కలిపి వేద్దామని ఫర్టిలైజర్ షాప్ లోకి వెళ్తే అడుగు మందు బస్తాలు ఉన్నాయి గాని యూరియా లేదని చెప్తున్నారు. ఎన్ని షాపులు తిరిగిన రైతులకు యూరియా దొరకడం లేదు. యూరియా అందుబాటులో ఉండే విధంగా చూడాలి.

రైతులను నిలువున్న దోచుకుంటున్నారు
రైతు ఇస్లావత్ రాజు దేవరోనితండ



నేను నాలుగు ఎకరాలలో పత్తి, రెండు ఎకరాల్లో మిర్చి పంటలను సాగు చేస్తున్నాను. నిన్న మొన్న కురిసిన వర్షానికి పైర్లకు మందులు వేద్దామంటే రైతులకు యూరియా దొరకడం లేదు. ఇదే అదునుగా కొన్ని ఫెర్టిలైజర్ షాప్ల నిర్వాహకులు యూరియా స్టాక్ లేదని అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. నేను యూరియా కావాలని అడిగితే యూరియా లేదని చెబుతున్నారు. ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలి. ఎన్ని షాపులు తిరిగినా యూరియా దొరకడం లేదు. వెంటనే రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలి.

ఎరువులను అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు
మండల వ్యవసాయ అధికారి వెంకన్న



ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు ఎమ్మార్పీ ధరల కంటే ఎరువులను, పురుగుమందులను, విత్తనాలను రైతులకు అధిక రేట్లకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. యూరియా కొరతను సృష్టించొద్దు. రెండు మూడు రోజులలో కొండమల్లేపల్లికి వంద టన్నుల యూరియా అందుబాటులోకి వస్తుంది ప్రస్తుతం రైతు సహకార సంఘం కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరా చేయడం జరుగుతుంది. రైతులు ఎవరు కూడా యూరియాను అధిక రేట్లకు కొనవద్దు. అధిక రేట్లకు విక్రయిస్తే మా దృష్టికి తీసుకురావాలి. కొనుగోలు చేసిన మందులకు తప్పనిసరిగా షాప్ నుంచి బిల్లులను తీసుకోవాలి.

భారతీయ ప్రామాణిక సంస్థ ఆమోదించిన వస్తువులు నాణ్యతకు చిరునామా

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



భారతీయ ప్రామాణిక సంస్థ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బీస్) ఆమోదించిన వస్తువుల కొనుగోలు నాణ్యతకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. మంగళవారం నాడు భారతీయ ప్రమాణం బ్యూరో ప్రతినిధులు సీనియర్ డైరెక్టర్ కెవి రావు తదితరుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు నాణ్యత-భద్రత- విశ్వసనీయతపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజనీరింగ్ శాఖలైన ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, ఇరిగేషన్, తదితర శాఖలు ఒకే రకమైన నాణ్యత గల వస్తువులను దేశవ్యాప్తంగా వినియోగిస్తున్నందున మన జిల్లాలో కూడా అవే ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ పైపులు, ఎరువులు, ఇతర క్రిమిసంహారక మందుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఇతర సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సౌకర్యార్థం నాణ్యత ప్రమాణాలు గల ఆహారం, ఇతర పాల ఉత్పత్తులను వినియోగంచాలని సూచించారు. ఆహార పదార్థాలు ఇతర ఉత్పత్తి రంగాల నుండి టెండర్లు కోరే విషయంలో కూడా నాణ్యత ప్రమాణాలు కోసం ఇండియన్ స్టాండర్డ్ ప్రమాణాలు విధిగా పాటించే వస్తువుల సరఫరా పై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దృష్టి సారించాలన్నారు. సంక్షేమ అభివృద్ధి పనుల విషయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఇండియన్ స్టాండర్డ్స్ పై సర్క్యులర్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక నుండి జిల్లాలో కార్యాలయ అవసరాల నిమిత్తం ఏ వస్తువునైనా కొనుగోలు చేసేటప్పుడు భారతీయ ప్రమాణాల బ్యూరో సంస్థ నిర్ధారించిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. జిల్లా అధికారులు నాణ్యతా ప్రమాణాల కోసం మొబైల్ అప్ %దీక్ష్మా జాాక్మజు ూూబా% ను వినియోగించాలని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఇతర వివరాలకు బిస్ వెబ్సైట్ లో కూడా చూసి నిర్ధారించుకోవాలి అని తెలిపారు.భారతీయ ప్రమాణముల బ్యూరో సీనియర్ డైరెక్టర్ కెవి రావు మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ వస్తువులైన కంప్యూటర్స్, ప్రింటర్స్, ఏసి, కూలర్స్, ఫ్యాన్స్ వంటి వాటి విషయంలో విధిగా ఐఎస్ఐ ప్రమాణాలు ఉన్న వాటిని కొనుగోలు చేసి కరెంటును ఆదా చేయవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కేసీఆర్ ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



రైతు సంక్షేమమే కేసీఆర్ ప్రధాన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ అధ్యక్షతన జరిగిన సహకార బ్యాంకు రైతుల రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి రైతుబంధు,రైతు బీమా, 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు వంటి అనేక రైతు సంక్షేమ పథకాలు కేవలం ఒక్క తెలంగాణలోనే ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని రైతును రాజు చేయడమే కేసీఆర్ ప్రధాన ఉద్దేశం అన్నారు.2014 ముందు మునుగోడు అభివృద్ధి శూన్యమని గత ప్రభుత్వాలు మునుగోడు అభివృద్ధిని పట్టించుకోలేదని 2014 తర్వాత తను ఎమ్మెల్యేగా గెలిచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని పేర్కొన్నారు.రెండు వేల కోట్ల నిధులతో 12 టీఎంసీలతో శివన్నగూడ రిజర్వాయర్ పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ తోని శంకుస్థాపన చేయించానన్నారు.అలాగే ఏడు టీఎంసీలతో లక్ష్మణాపురం ప్రాజెక్టు నిధులు మంజూరు చేయించానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, డీసీఓ కిరణ్‌కుమార్, రైతుబంధుసమితి మండలకన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణరావు,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పూర్తి పారదర్శకతతో వ్యవసాయంలో రిజిస్ట్రేషన్ కోసం ధరణి

- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



పూర్తి పారదర్శకతతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ధరణి ప్రవేశపెట్టిందని జిల్లా రెవిన్యూ ఆడిషనల్ కలెక్టరు భాస్కరరావు తెలిపారు. మంగళవారం రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ , హర్యానా, ఛత్తీస్గడ్ తదితర రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వానికి చెందిన 39 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం భారత దర్శన్ కార్యక్రమంలో జిల్లాల సందర్శనలో భాగంగాజిల్లా సమీకృత కలెక్టరేటు కార్యాలయాన్ని సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో వారికి అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి, రైతుబంధు, రైతుబీమా, మీ సేవా కేంద్రాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఫ్యాకల్టీ అధికారి వినోద్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ యూనియన్ చర్చలు విఫలం

- 10 తర్వాత సమ్మెకు సిద్ధమౌతున్న మిషన్ భగీరథ కార్మికులు



భువనగిరి: మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం,ఇతర సమస్యలపై భువనగిరిలోని స్థానిక సూపరింటెండింగ్ ఇంజనీర్ సమక్షంలో సీఐటీయూ, ఏఐటీయూసీ యూనియన్ నాయకులకు ,మేఘా కంపెనీ యాజమాన్య ప్రతిని ధులకు మధ్య జరిగిన చర్చలు విఫలమ య్యాయి. యాదాద్రి భువనగిరి, నల్లగొండ ,సూర్యాపేట జిల్లాలో 1500 మందికి పైగా మిషన్ భగీరథలో కార్మికులు పనిచేస్తున్నారు. ప్రస్తుత వేతనం 10 వెలలోపు మాత్రమే జీవో 107 ప్రకారం అమలు అవుతున్నది.ప్రాజెక్ట్ ల నిర్మాణ సమయంలో అమలు అయ్యే 107 జిఓ ను అమలుచేయడం సరైంది కాదని పెరిగిన ధరల కనుగుణంగా జీవో 60 ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని యూనియన్ నాయకులు,కార్మికులు వదించగా యాజమాన్యాలు ఒక్క రూపాయి కూడా పెంచడానికి,కనీస సేఫ్టీ మేజర్స్ ఇవ్వడానికి ముందుకు రాకపోవడం తో చర్చలు విఫలమయ్యాయి. చర్చలు విఫలం కావడంతో కార్మికులు సమ్మెలోకి వెళ్లడం కోసం ఇప్పటికే సమ్మె నోటీస్ ఇచ్చి సిద్ధంగా ఉన్నారు. ఈ చర్చల్లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు జెంజిరాల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఇమ్రాన్, మిషన్ భగీరథ యూనియన్ నాయకులు బలరాజ్,కుమార స్వామి,రమేష్,ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మేకపోతుల విక్రమ్‌కు నివాళులు



పెన్‌పహాడ్ :మండలపరిధిలోని పొట్లపహడ్ ఎంపీటీసీ మేకపోతుల సైదమ్మ సీతారాములు పెద్ద కుమారుడు మేకపోతుల విక్రమ్ సోమవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా విషయం తెలుసుకున్న మంత్రి జగదీష్ రెడ్డి మంగళవారం గ్రామానికి విచ్చేసి విక్రమ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, మండలఅధ్యక్షులు దొంగరియుగందర్, పీఏసీఎస్‌చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీలు గడ్డల నాగరాజు, మామిడి రేవతి పరందములు, జులకంటి వెంకటరెడ్డి, సర్పంచులు రామినేని పుష్పవతి కృష్ణయ్య, చెన్ను శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిట్టు నాగేశ్వరరావు, జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ, కొండ జానకిరాములు, మామిడి నాగయ్య, సూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పొదిల నాగార్జున, దంతాల వెంకన్న, మీసాల లచ్చయ్య, యగ్గడి మురళి, గంగారపు శ్రీను, మామిడి శోభన్, సోషల్ మీడియా బాలుమల్లు రవియాదవ్, మేకపోతుల సంతోష్ పాల్గొన్నారు.





ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నరేశ్, శంకర్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ ఎన్నికయ్యారు. ఈ నెల 2 నుండి 4 వ తేదీ వరకు హాలియాలో జరిగిన ఆ సంఘం 44వ నల్గొండ జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా వారిని ఎన్నుకున్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్య ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందరిని ద్రాక్షల మారిందన్నారు. సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు పెంచుతున్నామని తాటికాయ లాంటి అక్షరాలతో పేపర్ ప్రకటనలు మాత్రమే చేస్తున్నారు కానీ జీవో కాపీ నేటికీ విడుదల చేయడం లేదని ఆరోపించారు. భవిష్యత్తులో విద్యార్థులను సమీకరించి ప్రత్యక్ష విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



ఐదు గేట్లు ఎత్తి మూసీ నీటి విడుదల

నవతెలంగాణ- కేతెపల్లి

నల్లగొండ జిల్లా కేతపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టుకు మంగళశారం ఐదు క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువ మూసిలోకి 3525క్యూసెక్కులనీటిని అధికారులు విడుదల చేశారు.ఎగువ ప్రాంతం లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ప్రాజెక్టు 3 4 8 10 12 ప్రస్తుతను క్రస్టు గేట్లను ఒక్కో గేటు ఒక అడుగు ఎత్తు మేరా ఎత్తి దిగువ మూసి లోకి నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి 1055 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 643.60 అడుగుల వద్ద స్థిరంగా ఉంది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.06 పిఎంసిల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి ఉండటంతో పరిస్థితిని ఎప్పటికి అప్పుడు సమీక్షిస్తున్నామని డిఈఈ చంద్రశేఖర్ ఏఈఈ ఉదయ్ కుమార్ మమతలు చెప్పారు.

దాతృత్వం చాటుకున్న మున్సిపల్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మున్సిపల్ మాజీచైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ పట్టణంలో ఆపదలో ఉన్న పేదవారికి కుటుంబాలకు పెద్దను కోల్పోయి ఏ ఆధారం లేని కుటుంబాలను తన దాతృత్వంతో ఆదుకుంటూ మంచి పేరు తెచ్చుకున్నాడు .అదేవిధంగా మంగళవారం పట్టణంలోని 20వ వార్డు శ్రీనగర్‌కాలనీకి చెందిన పంగ కొండలు ఇటీవల అకారమరణం చెందారు.ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఆ కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఇస్తామని హామీ ఇచ్చి తన సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండుఅర్జున్, తుర్కవీరబాబు, నారబోయిన నర్సింహారావు, సేలంసైదులు,రంగా సీతయ్య, కె.సుక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేవాకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పెద్దగూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ వినియోగదారుల సేవ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హాలియా ఎస్బీఐ బ్రాంచి మేనేజర్ రాంబాబు అన్నారు. రేణుక బీసీ సఖి ఆధ్వర్యంలో గ్రామాలలో ఏర్పాటు చేసిన ఎస్బీఐ వినియోగదారుల సేవా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు .గ్రామాలలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ సేవా కేంద్రంలో ఖాతాదారులు నగదు డిపాజిట్ ఉపసంహరణ సేవలతో పాటుగా కేవైసీ సౌకర్యం వుంటుందని తెలిపారు.అలాగే భీమా సేవలు పాస్ బుక్ ప్రింటింగ్ తదితర సేవలను పొందవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూన్ రెడ్డి మల్లారెడ్డి,నల్గొండ ఎస్బిఐ పే పాయింట్ అధికారి నరేష్, జిల్లా డిఆర్డిఏ డిపిఎం రామ లింగయ్య, ఏపిఎం విజయ్ కుమార్, సిసి సత్యనా రాయణ, పిఎసిఎస్ చైర్మన్ పెద్దవూర గుంటక వెంకట్ రెడ్డి, బసిరెడ్డిపల్లి సర్పంచ్ కొండయ్య, మర్రి బాలయ్యపవన్ కుమార్, బేడుదూర్ వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన ఊరిపై మమకారం పెంచుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పుట్టిన ఊరు పై మమకారం పెంచుకోవడం అభినందనీయమని మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్ తెలిపారు. మండలంలోని తక్కెలపాడు గ్రామానికి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి సతీష్ కుమార్ పదివేల రూపాయలతో పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులను ఆయన తల్లి ధనమ్మ చేతుల మీదుగా మంగళవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వృత్తిలో రాణిస్తూనే పుట్టిన సొంత గ్రామం పై మమకారంతో విద్యార్థుల అవసరాలు తీర్చుటకు ముందుకు రావడం అభినందనీయమన్నామన్నారు. మునుముందు పాఠశాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరించుటకు కృషి చేస్తాననడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం తిరుపతి, బి లక్ష్మణ్ నాయక్, ఎల్ వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య, ఎస్ శ్రీనివాసులు, వీరయ్య, రమాదేవి ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

హర్షవర్థన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

నవతెలంగాణ-చౌటుప్పల్



మున్సిపల్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న కంచర్ల హర్షవర్థన్‌రెడ్డి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మంగళవారం రవీంద్రభారతిలో రాష్ట్ర విద్యాశాఖ, హెూమ్ శాఖ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, మహమూద్ అలీ చేతులమీదుగా అందుకున్న హర్షవర్థన్‌రెడ్డికి రాష్ట్రస్థాయి అవార్డు వచ్చినందుకు గ్రామస్తులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

మునుగోడు కాంగ్రెస్‌లో... టికెట్ రగడ



- పోటాపోటీగా సమావేశాలు
- బహిరంగగానే విమర్శించుకున్న నాయకులు
- టికెట్ తనకే అని చలమల్ల ప్రకటన
- బీసీ కోటాలో తనకే అంటున్న పున్న కైలాస్
- పార్టీ చేసిన వారికే అంటూ పాల్వాయి స్రవంతి రెడ్డి
- అయోమయంలో కాంగ్రెస్ క్యాడర్

నవతెలంగాణ- చండూరు

మునుగోడు కాంగ్రెస్ పార్టీలో టికెట్టు రగడ మొదలైంది.ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారైంది. ఇప్పటికే కాంగ్రె స్ పార్టీ నుంచి నలుగురు ఆశా వహులు టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరం తా ఎవరికీ వారుగా తమ అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తూ సొంతంగా పార్టీ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు.

సఖ్యత కుదిరేనా...

మునుగోడు నియోజకవర్గంలో తన అనుచర రులకే మండల పార్టీ అధ్యక్ష పదవులను కట్ట బెట్టారంటూ పాల్వాయి స్రవంతి, పూర్ణ కైలా ష్ నేత, చలమల కృష్ణారెడ్డి పై గాంధీభవన్లో అధిష్టానం ముందు ఆందోళనకు దిగారు. మునుగోడు ఉప ఎన్నికల్లో పాల్వాయి స్రవంతి గెలుపు కోసం చలమల కృష్ణారెడ్డి పని చేశారని కానీ అధిష్టానం ఆశీస్సులతో చలమ ల నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడు తుంటే పాల్వాయి. స్రవంతి సహకరించడం లేదని చలమల అనుచర వర్గం వాపోతుంది. పాల్వాయి స్రవంతి, చలమల కృష్ణారెడ్డి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. దీంతో నియోజకవర్గంలో వీరు ఎవరికి వారే కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. దీం తో కాంగ్రెస్ పార్టీ కేడర్ ఎవరి వెనకు నడవాలో తెలియక అయోమయానికి గురవు తున్నారు. ఇప్పటికే ప్రజా చైత న్య యాత్రతో చలమల కృష్ణారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. అదేవిధంగా పాల్వాయి స్రవంతి తన అనుచరులతో ఎక్క డికి అక్కడ సమావేశాలు ఏర్పాటు చేస్తూ రా బోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందంటూ చెప్పుకొస్తున్నారు. బీసీ కోట లో మునుగోడు కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందంటూ పున్నా కైలాష్ కూడా తన అను చరులతో చెబుతున్నట్లు స మాచారం. పాల్వాయి, చలమల్ల ఇరువురి మధ్య ఫోటా పోటీగా సమావేశం నిర్వహించారు.ఏదేమైనా వీరి ముగ్గురిలో ఎవరికి టికెట్ కేటాయించిన మిగిలిన వారు వారికి సహకరిస్తారా లేదా పార్టీ ఓటమికి వీరే కారకులవు తారా అని సొంత పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారు.

ఇటీవల చండూర్ లో కాంగ్రెస్ సమావేశానికి రావొద్దు అంటూ చలమల అనుచరులు అడ్డుకున్నారని, బెదిరింపు కాల్స్ వచ్చాయని పాల్వాయి స్రవంతి అనుచరులు ఆవేదన....

ఇటీవల పాల్వాయి స్రవంతి రెడ్డి చండూరులో నిర్వహించిన ముఖ్య కార్యకర్త సమావేశానికి కాంగ్రెస్ కార్యకర్తలను గ్రామాల నుండి చండూర్ లో మీటింగ్‌కి వస్తున్న క్రమంలో చలమల కృష్ణా రెడ్డి అనుచరులు సమావేశానికి వెళ్లకుండా అడ్డుకున్నారని, మరికొందరు ఫోన్ లో బెదిరింపు కాల్ చేశారని పాల్వాయి స్రవంతి రెడ్డి అనుచరులు ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ పాల్వాయి స్రవంతి రెడ్డి, పున్న కైలాస్ నేత ఎవరికి వచ్చిన సరే కలిసి పని చేద్దామని సమావేసాం లో మాట్లాడారు అదే చలమల్ల కృష్ణ రెడ్డి కి వస్తే కాంగ్రెస్ కార్యకర్తలని గౌరవిస్తే తప్పకుండా గెలిపించుకుందామని సభలో పలువురు మాట్లాడారు.

అనైక్యతతో చేజార్చుకునేనా...

ఇప్పటికే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో వామపక్ష పార్టీలు పొత్తు పెట్టుకుంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీపీఐ మునుగోడు టికెట్టు తమకు కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం.అయితే మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ముగ్గురు నేతలు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. అంతేకా కుండా ఈ ముగ్గురు నేతలు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. ఈ ముగ్గురు నాయకుల మధ్య అనైఖ్యత ఇప్పటికే బహిర్గతమైంది. చలమల్ల అను చరులకే మండల పార్టీ అధ్యక్ష పదవులు కట్ట బెట్టారంటూ గాంధీభవన్ వద్ద పాల్వాయి స్రవంతి ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యం లో నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల మధ్య సఖ్యత కష్టమనే భావనతో అధిష్టానం మునుగోడు టికెట్ ను వామపక్షాలకు కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అంటూ స్థానికంగా చర్చించుకుం టున్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయ కులు కలిసి పనిచేసి మునుగోడు టికెట్ ను కాంగ్రెస్ కి వచ్చేలా చూడాలని ఆ పార్టీ క్యాడర్ ఆశిస్తుంది.



ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ

- నిధుల మంజూరు, శంకుస్థాపనలు
- అప్పటిదాకా ఆగి ఎన్నికలవేళ హడావుడి
- చేరిన వారిని చేర్చుకుంటూ బల ప్రదర్శనలు
- సంక్షేమ పథకాలు గెలిపిస్తాయన్న ధీమాతో ఒకరు
- పాలక వైఫల్యాలు మా ధీమా అంటూ మరొకరు
- ప్రజాభిమానమే మా బలమంటూ ఇంకొకరు
- నాటి పరిస్థితులకు భిన్నం... నేటి పరిస్థితులు
- నాడు కావాలన్న వారే... నేడు ఆలోచిస్తున్నారు

నవతెలంగాణ- రామన్నపేట

రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకుంది నాయకుల ఉరుకులు, పరుగులు మొదలయ్యాయి. ఎమ్మెల్యే టికెట్ల కోసం ఆయా పార్టీలలో నాయకుల ప్రయత్నాలు తీవ్రంగా కొనసాగిస్తున్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో వివిధ పార్టీల నాయకులు ప్రజల మెప్పుకోసం, వారిని ఆకర్షించడం కోసం గ్రామ గ్రామం తిరుగుతున్నారు. సమాచారంతో కొన్నిచోట్ల, మార్గమధ్యంలో మరికొన్నిచోట్ల చావులకు, బ్రతుకులకు, వివాహది శుభకార్యాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతూ, పరామర్శలు చేస్తూ ఆర్థిక సహాయాలను అందిస్తున్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి రంగంలోకి దింపి గ్రామాలలో అభివృద్ధి పనులను ముమ్మరం చేయాలని ఆదేశిస్తూ కావలసిన నిధులను విడుదల చేస్తామని ప్రకటించడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. వివిధ కులాల భవనాల నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తున్నారు. అప్పటిదాకా ఆగి ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ శంకుస్థాపనలతో హడావుడి చేస్తుండడంతో ఈ నిర్మాణాలు పూర్తయితాయా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. పార్టీలో ఉన్నవారినే తిరిగి పార్టీలో చేర్చుకుంటూ తాము మరింత బలపడుతున్న భ్రమను కల్పించే బలప్రదర్శన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరు ఎన్ని చేసినా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలే మమ్ములను గెలిపిస్తాయన్న ధీమాతో అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నట్లు సమాచారం. తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వ్యతిరేకత మమ్మల్ని అధికారంలోకి తీసుకొస్తాయన్న ధీమాతో ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మనోధైర్యాన్ని కలిగిస్తున్నందున ప్రజల్లో ప్రజాభిమానం, సానుభూతి మా వైపు ఉందని, ప్రజా అభిమానమే మా బలమంటూ మరొకరు దూసుకెళ్తున్నారు. ఏది ఏమైనా పాలక పార్టీపై నాటి పరిస్థితులు నేడు లేవని చెప్పొచ్చు. భిన్నమైన పరిస్థితులు నెలకొని ఉన్నందున నాడు ఈ ప్రభుత్వమే కావాలనుకున్న ప్రజలు నేడు ఆలోచిస్తున్నారన్న చర్చ సాగుతుంది. ముందస్తుగానే పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో పలు నియోజకవర్గాలలో అసమ్మతి సెగలు ఊపందుకున్నాయి.

పులిచర్లను మండలంగా ఏర్పాటు చేయాలని కేసీఆర్‌కు విన్నపం

నవతెలంగాణ-పెద్దవూర

పులిచెర్ల గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఏర్పాటు చేయాలని మండల సాధన కమిటీ అధ్యక్షులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం పులిచర్లలో తీర్మానం చేసి మాట్లాడారు సీఎం కేసీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకుంట్ల జగదీశ్‌రెడ్డి, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డికి విన్నపం చేశామని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం లో పీఏ పల్లి మండలంలో కొన్ని గ్రామపంచాయతీలు ఆ మండలానికి సుమారు 30 కిలోమీటర్ల దూరం ఉన్నా యని తెలిపారు. పెద్దవూర మండలంలోని 8 గ్రామ పంచాయతీలు, పీఏ పల్లి మండలం లోని ఐదు గ్రామపంచాయతీలు మొత్తం 12 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా చుట్టుపక్కల గ్రామాలు సుమారు 30 వేల జనాభా కలిగి ఉన్న గ్రామాలు ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నామన్నారు. పీఏ పల్లి మండలానికి 30 కిలోమీటర్ల దూరం, ఉన్నందున పెద్దవూర మండలానికి 20 కిలోమీటర్ల దూరం ఉన్నందున ఇబ్బందులు పడుతున్నామని.మా యొక్క గోడును విన్నవించు కుంటున్నామన్నారు.మండలంగా ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి దృష్టికి, స్థానిక కలెక్టర్ దృష్టికి, ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించామన్నారు

ప్రాణం తీసిన భూతగాదా



నవతెలంగాణ-నూతనకల్

భూతగాదాలో వ్యక్తి ప్రాణం కోల్పోయిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లింగాల వెంకటయ్య, అంజయ్య ఇరువురి అన్నదమ్ముల కుటుంబాల మధ్య భూతగాదాలు బాటపంచాయితి 20 ఏళ్లుగా కొనసాగుతున్న పంచాయతీ గత ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు అందరూ హాజరయ్యారు.అదే రోజు ఘర్షణపడి ఇరువర్గాల మధ్య జరిగిన తీవ్రఘర్షణలో 18మంధికి తీవ్ర గాయాలయ్యాయి.కాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్లో ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు.హాస్పటల్లో చికిత్స పొందుతున్న లింగాల ఉప్పలయ్య మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతునికి భార్య ఒక కుమార్తె ,కుమారుడు ఉన్నారు. మృతుని తండ్రి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న చింత దిలీప్ చక్రవర్తి అలియాస్ నంద (24)ంంగళవారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదని, అతని తండ్రి చింత శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు.

మునుగోడు టికెట్ నాకే : చలమల

- మునుగోడు గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరం ఖాయం
- కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి

నవతెలంగాణ -మునుగోడు

మునుగోడు గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి మునుగోడు నియోజకవర్గం లోని ప్రజలు సిద్ధంగా ఉన్నారని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ తమకే కేటాయించేందుకు అధిష్టానం సిద్ధంగా ఉంది అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పి ఆర్ ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సమావేశం కు ముందు కాంగ్రెస్ కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల పక్షాన పాలన సాగించిన కాంగ్రెస్‌కు గ్రామాలలో ప్రజా చైతన్య యాత్రతో ప్రజల వద్దకు వెళ్లినప్పుడు మంచి స్పందన లభించిందని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు . సీపీఐ(ఎం), సీపీఐ పొత్తుతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గతంలో ఎమ్మెల్యే టికెట్ అంటే డబ్బు ఉన్నవారే సంతలో సర్కుల కొనుకొచ్చుకునే వారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి ప్రజల కోసం పనిచేసే వారికే అధిష్టానం టికెట్ కేటాయించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు సర్వే బృందాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు . మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ బలంగా ఉన్నప్పుడు పదవులు అనుభవించిన నాయకులు అర్థాంతరంగా స్వలాభల కోసం పార్టీలు మారిన నాయకులకు గుణపాఠం చెప్పేందుకు కాంగ్రెస్ కార్యకర్తలంతా సైనికుల పనిచేయాలని కార్యకర్తలకు తీర్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురిగి నరసింహా గౌడ్, చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు దేవేందర్, మునుగోడు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేక ప్రదీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, విష్ణువర్ధన్ రెడ్డి, కిష్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు, పలివెల మాజీ సర్పంచ్ చెరుకు జనార్ధన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న, పట్టణ అధ్యక్షుడు యాసరాని దినేష్, పాలకూరి మహేష్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములపై పోలీసులు, రెవెన్యూ అధికారుల జూలూం

- అధికారుల తీరును నిరసిస్తూ రెండుగంటల పాటు రాస్తారోకో

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలంలోని జంకుతండలో బలవంతంగా, దౌర్జన్యంగా పోలీసుల దాడులతో పేదల భూములను లాక్కొనే ప్రయత్నంచడంతో పురుగుల మందు తాగి సోమవారం మహిళ ఆత్మహత్య చేసుకాగా ఆగ్రహించిన గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం జడ్చర్ల -కోదాడ జాతీయ రహదారిపై వెంకటాద్రిపాలెం గ్రామం వద్ద రెండు గంటలకు పైగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని జంకుతండ గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 65లో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా చూపించి పక్కనున్న సర్వే నెంబర్ కు జోడించి ప్రైవేట్ పట్టా చేయించుకుని గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి పూనుకోవడం తగదన్నారు. పేదల భూములను బలవంతంగా బలవంతంగా లాక్కోవాలనుకోవడం తగదన్నారు. కబ్జాలో ఉన్న గ్రామస్తులను , రైతులను,పట్టాదారులను బలవంతంగా పోలీసులు,రెవెన్యూ అధికారులతో అడ్డు తొలగించి ఆక్రమించుకోవాలనుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ విషయమై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని, అక్రమ పట్టా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్రిక్త పరిస్థితులు, ఆత్మహత్య యత్నం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో బలవంతపు ఆక్రమణలు, పోలీసుల దౌర్జన్యాలను నివారించాలని నివారించాలని సూచించారు.40 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న పేదలను బలవంతంగా ఖాళీ చేపిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కార్యక్రమంలో బి,ఆర్,ఎస్ నాయకులు అశోక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేరవత్ విజయ్ నాయక్, హరి చంద్ నాయక్,గుండు, చీనా,రాజేందర్,హీరా, కౌసల్య, రామీ,శారద,రజినీ, సితాలి,పద్మ తడతరులు ఉన్నారు.అనంతరం సమగ్ర విచారణ,సర్వే చేసిన అనంతరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి పూనుకోవాలని కోరుతూ ఆర్డీవో ఎంఆర్ఓ డీఎస్పీలకు వినతిపత్రాలు సమర్పించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మున్సిపల్ కేంద్రానికి చెందిన మణికంఠ పెయింటింగ్ యూనియన్‌కు సంబంధించిన 150 మంది సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెయింటింగ్ కార్మికులకు ఏ అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, ఎమ్‌డి.బాబాషరీఫ్, యూనియన్ అధ్యక్షులు గంగాపురం రమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు సైదులు, కృష్ణ, శివ, జావిద్, రామలింగం, ప్రభాకర్‌రెడ్డి, లింగస్వామి, మల్లేశం, అంజయ్య, జంగయ్య, సత్తయ్య వినోద్, ఫణీంద్ర, నయీమ్, రామచంద్రం, శ్రీరాములు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

- దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



మరోసారి ఆశీర్వదిస్తే దేవరకొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని 3వ వార్డు మైనార్టీ మహిళల ఆత్మీయ సమావేశంలోమాట్లాడుతూ సీఎం కేసీఆర్ తోనే దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందన్నారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందన్నారు .పేద ముస్లింలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తుందన్నారు .దేవరకొండ పట్టణంలో రూ. 5లక్షలతో మహిళల జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహా రాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు .మైనారిటీ పిల్లల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం నిర్మించి నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, వార్డు కౌన్సిలర్ రాజియా సుల్తానా, మహమ్మద్ రైస్,వేముల రాజు,తౌఫిక్ ఖాద్రీ,ఇలియస్ పటేల్,అజీమ్,జమిల్, బొడ్డుపల్లి కృష్ణ,బాబా, తదితరులు పాల్గొన్నారు.

చింతా చంద్రారెడ్డి వెంకట్రావమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- నియోజకవర్గ ఉపాధ్యాయులందరికి ఘనసన్మానం
- ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



చింతా చంద్రారెడ్డి వెంకట్రావమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మలయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సీసీరెడ్డి పాఠశాల ఆడిటోరియంలో చింతా చంద్రారెడ్డి వెంకట్రావమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకురాలు ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి అధ్యక్షతన గురుపూజోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్త ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి మాట్లాడుతూ నేను ఎంపీపీ గా ఉన్నా లేకపోయినా మా అత్త మామ చింత చంద్రారెడ్డి వెంకట్రావమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, గ్రంథాలయ చైర్మన్ రహీం, చిమిరియాల పిఏసిఎస్ చైర్మన్ రమేష్, సర్పంచులు శెట్టి సురేష్ నాయుడు, పాముల మస్తాన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరబాబు, గోపి, కో ఆప్షన్ సభ్యులు ఉద్దండు, ఎంపీటీసీ క్రాంతి, నియోజకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా సీఎం,ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగారం

పేదింటి ఆడపిల్లలకు అండగా సీఎం కేసీఆర్ ఉంటున్నారని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని రహదారి బంగ్లాలో లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేశారు.అనంతరం ఆయా గ్రామాలకు విడుదలైన 72 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న,తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, మండల నాయకులు ఈదుల కిరణ్,తరాల ఆంజనేయులు, దోమల బాలమల్లు,తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో జీ శోభారాణి పాల్గొన్నారు.

లేబర్ ఆఫీసుకు ధర్నాకు వెళ్లిన భవన నిర్మాణకార్మికులు

నవతెలంగాణ-మోతె

భవననిర్మాణ కార్మికులందరికీ రాష్ట్ర ప్రభుత్వం మోటార్ సైకిల్ ఇస్తామని ప్రకటించిన సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రభుత్వం వెంటనే కార్మికులందరికీ మోటార్ సైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలకేంద్రం నుండి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు హైదరాబాదుకు తరలి వెళ్లారు.తరలివెళ్లిన వారిలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు,జాని, ఎన్.రంగయ్య, అంజి, భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

నవ తెలంగాణ-ఆలేరుటౌన్

రెవిన్యూ శాఖ అధికారులు , ఆలేరు,పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ భూములు న్యాక్రాంతం కాకుండా చూడాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు .జూకంటి పౌలు అన్నారు.ఆలేరు పట్టణంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని ప్రభుత్వ భూమి శాతాన్ని తేల్చాలని కోరారు. మండలంలోని పలు గ్రామాలలో భూమి సాగు చేస్తున్న రైతులకు పట్టాలు అందించాలన్నారు. భూహక్కు చట్టం లో ఉన్న అవకతవకలను సరిచేయాలన్నారు.అధికార పక్షానికి చెందిన కొందరు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. గృహలక్ష్మి పథకం లో లబ్దిదారులను గ్రామసభల ద్వారా అందుకే చేయాలని అధికారులను కోరారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో యాక్షన్ ఎయిడు సంస్థ వళింటర్ గ్యాధ పాక శోభారాణి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సేవలను దృష్టిలో ఉంచుకొని పూలదండ వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే బాబు ,ఉపాధ్యాయులు స్వాతి ,శివారెడ్డి, సుధారాణి ,భాగ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వట్టె జానయ్యయాదవ్‌కు మద్దతుగా బీఎస్పీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ పై జిల్లా రౌడీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అక్రమంగా కేసులు బనాయించినందుకు జానయ్య యాదవ్ కుటుంబ సభ్యులకు భరోసాయించేందుకు బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సూర్యాపేటకు వెళ్తున్నందుకు బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆందోజు శంకరాచారి ఆధ్వర్యంలో పంతంగి టోల్గేట్ వద్ద మంగళవారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల బిఎస్పి అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్,నారాయణపురం బీఎస్పీ మండల అధ్యక్షులు వంగూరి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గురువులను పూజించాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

విద్య నెరిపే గురువులను విద్యార్థులు నిత్యం పూజించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగం ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొల్లూర్ గ్రామంలో సెప్టెంబర్ 5 గురుపూజ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక , ఉన్నత పాఠశాలలో పాల్గొని ఉపాధ్యాయులందరికీ సన్మానం చేసి గురుపూజ శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాలలను చదువుకొని నేను ఈ స్థానానికి వచ్చానని ఈ గురువుల సహకారంతోనే తన ఇంత ఉన్నతిని సాధించానని తెలిపారు .ఇక్కడ ఉన్న విద్యార్థులు అందరూ గురువులని నిత్యం పూజించి గౌరవించి వారు కూడా మరిన్ని ఉన్నత స్థానాలు చేరుకోవాలని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు

భువనగిరి :డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన పురస్కరించుకుని శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల నందు, శ్రీ సాయి కృప డిగ్రీ పీజీ కళాశాల నందు, కృషి ఐటిఐ అండ్ పారామెడికల్ ఇన్స్టిట్యూట్ నందు, టెక్నాలజీ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నందు, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు, వాత్సల్య పాలిటెక్నిక్ కాలేజ్ యందు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులఅర్పించారు . కళాశాలల కరస్పాండెంట్స్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ , దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిన్న స్థాయి నుండి రాష్ట్రపతి వరకు ఎదగడం ఎంతో గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్ బాబా, శ్రీ వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మహేందర్, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్ , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

నవతెలంగాణ-తుంగతుర్తి

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైనదని,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిదని,నవసమాజ నిర్మాణానికి గురువులే వారథులు అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు.ఈ మేరకు సమాజ శ్రేయస్సు ప్రధాత ఉపాధ్యాయుడేనన్నారు. ఓ మూడు సంవత్సరాలు తండ్రి వేలుపట్టి నడిచిన తర్వాత మనమంతా అడుగుపెట్టే తొలిమజిలీ పాఠశాల... మన ఉజ్వల భవిష్యత్తుకు తల్లి గర్భంలోనూ,తండ్రి లాలనలోనూ పడిన బీజాన్ని మహావృక్షంగా మార్చే బాధ్యత గురువుదే.. అందుకే గురువు అంటే మనిషి మాత్రమే కాదన్నారు.మానవ రూపంలో ఉన్న దైవం.అంతటి విశిష్టత ఉన్న గురువులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు.సమాజాన్ని నిర్మించే పరిశ్రమలో



హుజూర్‌నగర్‌లో..

శ్రామికులుగా తన జ్ఞానాన్నిశక్తిని చివరకు తమ జీవితాలను దారపోస్తున్న, నాతోటి సహచర గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

గరిడేపల్లి : తాను కొవ్వొత్తిలాగా కరిగిపోతూ లోకానికి వెలుగులు నిచ్చే వారు ఉపాధ్యాయులు అని ఫాదర్ జోనేష్, జోసెఫ్‌లు అన్నారు.మండలంలోని పొనుగోడు గ్రామంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ సిస్టర్‌ఖఖ్ అనూష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జైమోల్, జ్యోతి, ఉపేంద్రాచారి, కిరణ్, జరీనా, ఝాన్సీ, మౌనిక, స్వాతి, మమత, లక్ష్మీ, గురుస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శప్రాయమని ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు.స్థానిక పెన్షనర్ల సంఘం భవనంలో జరిగిన ఉపాధ్యాయుల సన్మానం కారక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన రిటైర్‌ఉపాధ్యాయులు నారాయణ రఘునాథ్ అంకతి అప్పయ్య పస్యా నారాయణరెడ్డి కెవిఎన్ మూర్తి ఓరుగంటి నరసయ్య సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు అమరవాది అశోక్ మంగలగిరి అనితలను సన్మానించారు అనంతరం ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డిని ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు.ఈ సమావేశంలో సంఘం అసోసియేటెడ్ అధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు,నాయకులు కొప్పుల వీరారెడ్డి, చంద్రశేఖర్,చంద్రయ్య, లక్ష్మయ్య ,లలిత పాల్గొన్నారు.

తిరుమలగిరి:మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పూలమాలలతో, శాలువాలతో అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరన్న, సురేందర్, లింగయ్య యాకన్న , వేమన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: మండలపరిధిలోని గణపవరం గ్రామంలోని వరవర రంగనాయక భాషానిలయం గ్రంథాలయం ఆధ్వర్యంలో చైర్మెన్ వట్టికూటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురుపూజోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పోషం ఎర్ర కొండలు, పోశంపూర్ణయ్య, ఇర్ల గోపిరెడ్డి, ఇర్ల నర్సిరెడ్డి, శ్రీనివాసరావు, కొలిశెట్టి వెంకన్న, ఎస్‌డి.మౌలానా, కారింగుల వీరయ్య, పోశం శ్రీను, కుక్కడపుగోపయ్య, పోశంబసవయ్య,కుర్రి పూర్ణయ్య, షేక్ ఖాజా పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

గరిడేపల్లి: మండలకేంద్రంలోని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ సమక్షంలో 2023 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందు కున్నారు.అనంతరం రాము



ఆత్మకూర్‌ఎస్‌లో..

వ రా ట్లా డ ు తూ అవార్డులు బాధ్య తలను పెంచుతాయన్నారు. తన కర్తవ్యాన్ని మరింత చిత్తశుద్ధితో నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహతను గరిడేపల్లి మండల విద్యాశాఖ అధికారి చత్రునాయక్, పాఠశాల హెచ్ఎం సుధాకర్ ,సంఘం నాయకులు సన్మానించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలువీరే..

ఉత్తమ అవార్డు గ్రహీతలుగా కె. కనకయ్య, జీహెచ్‌యం, జెడ్పీహెచ్ఎస్ రాయినిగూడెం జీహెచ్ఎం, ఎన్.వెంకటేశ్వర్లు ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్. రాయినిగూడెం, వై.వెంకటేశ్వర్లు, ఎస్ఎ.జెడ్పీ హెచ్ఎస్ పొనుగోడు, కెవి సత్యనారాయణ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ వెలిదండ, పి.నళిని ఎస్ఏ. జెడ్పీహెచ్ఎస్ గడ్డిపల్లి, పి.వీరబాబు ఎస్ఏ జెడ్పీహెచ్ఎస్ గడ్డిపల్లి, డి.రవికుమార్, టీఎస్‌యంయస్, గడ్డిపల్లి, యన్ రామలింగాచారి, టీఎస్‌యంయస్ గడ్డిపల్లి, వై. కృష్ణయ్య, యస్‌జిటి, యంపిపిఎస్‌ఎల్‌బినగర్, కె. సైదులు ఎస్‌జిటి



తిరుమలగిరిలో...

యంపీపీయస్ గడ్డిపల్లి, జి. సైదాసార్, యస్‌జిటి యంపీపీయస్ పరెడ్డిగూడెం. ఈసందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించారు.

కోదాడరూరల్ : మండలపరిధిలోని రామలక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న బడుగులు సైదులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, డీఈఓ అశోక్ సమక్షంలో 2023 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.అనంతరం సైదులు మాట్లాడుతూ అవార్డులు బాధ్యతలను పెంచుతాయన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతకు కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, పాఠశాల హెచ్ఎం హను మంతరావు, ఉపాధ్యాయ మిత్రులు, సంఘం నాయకులు ఆర్.రామ నర్సయ్య,సీహెచ్.భిక్షం, సత్య నారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

హుజూర్‌నగర్ :మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తొమ్మిది మంది ఉపాధ్యాయులను కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు డీఈఓ అశోక్ లు సన్మానించి ప్రశంసాపత్రాలను జ్ఞాపికలను అందజేశారు.పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం డి అబ్దుల్లాతీఫ్ ఎల్ హెచ్ పి యు పి ఎస్ పాఠశాల నుండి ఎండి జానీ బేగం బాలికల పాఠశాల నుండి పిడి రేణుక మరియు కే కిరీటం ఎం వెంకటరమణ, ఎస్ జి టి పిఎస్ మాచవరం పురుషోత్తంరావు, ఎస్ జి టి పి ఎస్ అమరవరం పుల్లి బేగం, ఎస్ జి టి పిఎస్ ఎన్ఎస్పి క్యాంపు పాఠశాల ఏ రాజశేఖర్ రెడ్డి ఎస్ జి టి పి ఎస్ కనకదుర్గమ్మ వీధి పాఠశాల అవార్డులు పొందారు అవార్డులు ఈ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు ఎంఈఓ భూక్య సైదా నాయక్ ఎం ఎం ఓ బీరెల్లి శ్రీనివాసరెడ్డి సిఆర్పి సైదులు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పెన్‌పహాడ్:మండలపరిధిలోని నాగులపాటి అన్నారం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రాచూరి కృష్ణయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆయన్ను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్యకు తోటి ఉపాధ్యాయులు, పీఆర్టీయూ మండల కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ పాల్గొన్నారు.

చింతలపాలెం: ఉత్తమ ఉపాద్యాయురాలిగా ఎన్నికైనట్టు ఆర్జి శ్రీదేవి మేడం తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తా ఉన్నత ఠశాలలో గణితం బోధిస్తూన్నారని, గతం రెండున్నర దశాబ్దాలుగా విద్యా సామాజిక రంగాల్లో చేస్తున్న కృషిని గుర్తించి విద్యాశాఖ ఈ అవార్డుకు ఎంపిక చేశారని, ఈ అవార్డును మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారన్నారు. ఈ అవార్డుకు ఎంపికైన శ్రీదేవిని మండల విద్యాధికారి సైదానాయక్, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

ఆత్మకూరుఎస్ : మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆత్మకూరుఎస్ మండల స్థాయిలో ఎస్‌జీఎఫ్ అండర్-14,అండర్-17 విభాగాలలో కబడ్డీ,వాలీబాల్,ఖో ఖో ఆటలలో బీసీ గురుకుల ఆత్మకూర్ (ఎస్) విద్యార్థులు అన్ని విభాగాలలో ప్రథమ బహుమతులు గెలుపొందారు. పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది, విద్యార్థులను అభినం దించారు.జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలలో గెలుపొందాలని విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీపీ సీహెచ్.రమేశ్, డీడబ్ల్యూ శిల్పారాణి, పీఈటీ లెనిన్ పాల్గొన్నారు.



గరిడేపల్లిలో...

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలివ్వాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలో 25 ఏండ్లుగా వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తిరుమలగిరి మండల పరిషత్ కార్యాలయఅవరణలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా సంస్థ ఇచ్చే ఐడీ కార్డు ప్రతిపాదికన నిరుపేద జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు గృహలక్ష్మి, మైనార్టీబంధు, డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కార్యదర్శి బైరబోయిన వెంకటేశ్వర్లు,మండల కమిటీ నాయకులు షేక్ చాంద్‌షాషా నిర్మల బాలకృష్ణ,ఫత్తేపురం విజయ్, ఉడుగుసుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంలోపం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-గరిడేపల్లి

పోషకాహారం లోపం వలన తీసుకోవాల్సిన ఆహారంపై గ్రామ ప్రజలకు మంగళవారం అవగాహన సామాజిక విజ్ఞాన ద్వారా కళాశాల సైపాబాద్ హైదరాబాద్‌కి చెందిన,బీఎస్సీ, డిగ్రీ కోర్సు విద్యార్థినులు కృషి, విజ్ఞాన కేంద్రంలో గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో గ్రామీణ మహిళలకు పోషకాహారం లోపం వల్ల కలిగే వ్యాధులతో పోరాటానికి ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గ్రామ ప్రజలు, ఎ. విటమిన్, డి. ఇనుమ అయోడిన్, విటమిన్ సి, బి. విటమిన్స్ తక్కువ బరువు, అధిక బరువు, తదితర పోషకాహార లోపాలు ఎలా ఎదుర్కోవచ్చు. అవి వచ్చినప్పుడు ఎలాంటి లక్షణాలు ఉంటాయి. ఎలాంటి ఆహారం తీసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో హోమ్‌సైంటిస్టు సుగంధి, అంగన్వాడీటీచర్ ఎం.అనిత, దివ్యమౌనిక, జి.భవాని, నాగమ్మ టి. శైలజ, శ్వేత, రేణుక, రావేస్ విద్యార్థినీలు, స్నేహ, అక్షిత, సిందుజ, హరిత, మధుమిత, రజిత, నాజ్నీన్, పుష్ప పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్రశిక్ష ఒప్పంద ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సంఘం (జె ఏ సీ) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంగ పండరి, దొమ్మాట భాస్కర్ డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుటనిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు 5వరోజుకు చేరుకున్నాయి. మంగళవారం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మాస్కుంట దుర్గమ్మ గుడి వరకు నిరసన బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంగ పాండరీ దొమ్మాట భాస్కర్ మాట్లాడుతూ విద్యాశాఖలో భాగంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీ లోపు మా సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తామని పోరాటాన్ని ఉధృతం చేస్తామని అవసరమైతే లక్ష మందితో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షకు డీటీఎఫ్ జిల్లా నాయకులు నాయిని లక్ష్మినరసింహారెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగార్జున, తిరుపతి , సంజీవ, బోల్లేపల్లీ స్వామి, శ్రీను శ్రావణ్ విజయ్, నవిత సునీత , రాధిక పుష్పలత, శిరీష, మహేష్ భాస్కర్ చందర్ , శారద, వీరస్వామి సునీత పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు నిలవండి

నవతెలంగాణ- చండూర్



సమాజంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎంపీపీ పల్లె కళ్యాణి రవికుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకూబ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిదీన్, నల్లగొండ బ్లడ్ యూనిట్ సెంటర్ హెల్త్ డివిజన్ అఫీసర్ వేణుగోపాల్ రెడ్డి,డివిజన్ డిప్యూటి డిఎంహెచ్ఓ, హెల్త్ ఆఫీసర్లు రాజు బ్లేస్సీ , నరసింహ రావు ఆశాలు, ఎఎన్ఎంలు,తదితరలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే....

నవతెలంగాణ -చిట్యాల

చిట్యాల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. మండలంలోని వనిపాకల జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయుడు రాపోలు శ్రీనివాసులు, నేరడ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసులు, అఫ్రోజ్ బేగం, అదే గ్రామ ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు బండ విజయ్ కుమార్, ఉరుమడ్ల ఎంపీపీఎస్ ఉపాధ్యాయుడు బొప్పని యాదయ్యలు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. సంఘాలు అభినందనలు తెలిపాయి.

చౌటుప్పల్ రూరల్ : కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువులను మంగళవారం ఎస్ఎంసి చైర్మన్ వర్కాల రఘురాం శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.వర్కాల రఘురాం మాట్లాడుతూ విద్యార్థులను భారత పౌరులుగా తీర్చిదిద్దే ఘనత కేవలం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని వ్యక్తం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ,మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణ, సంత్ కబీర్ అవార్డు గ్రహీత జెల్లా వెంకటేశం,ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కైరంకొండ అశోక్,రామాలయం అధ్యక్షులు గడ్డం యాదగిరి రెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొడ్డుపరమేష్,పెండెం సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్ హెచ్ఎం స్కీం ఉద్యోగుల పట్ల వివక్ష తగదు



- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న అల్ క్యాడర్స్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వివక్షతగదని, పర్మినెంట్ అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగించాలని వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం రోజున ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 6వ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరం వద్ద గోద శ్రీరాములు పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 16,000 మంది ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పని చేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు నేషనల్ హెల్త్ స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెల్త్ ఇన్సూరెన్స్ పదిలక్షలు కల్పించాలని, దురదుష్టవత్తు మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరెటి రాములు ఎం డి ఇమ్రాన్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కామ్రాన్, వినోద్, దుర్గ, సౌజన్య మధు, శ్రీదేవి, రమేష్, సరిత, భార్గవి, శిరీష, ఉదయశ్రీ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ -4 గా నియామక ఉత్తర్వులు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం సాయి శివ ఫంక్షన్ హాల్ లో మంగళవారం, ఆలేరు నియోజకవర్గ మండలాలకు చెందిన 59 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్ -4 కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు గ్రామాలలో ఉండి ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందేటట్లు పంచాయతీ కార్యదర్శులు ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శులు నిష్పక్షపాతంగా పనిచేసి గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని కుటుంబాలకు అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదరణ కలెక్టర్ వీరారెడ్డి, డిపిఓ సునంద, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, ఇతర మండలాల ఎంపీడీవోలు, ఎంపీపీ లు పాల్గొన్నారు.

నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాలను మాదిగలకు కేటాయించండి

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ తుంగతుర్తి నియోజకవర్గాలను మాదిగలకు కేటాయించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్వాయి రజిని కుమారి డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రెండు నియోజకవర్గాలలో సుమారు 50 వేల పైచిలుకు మాదిగల ఓట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీమండల అధ్యక్షులు యానాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా డాకయ్య కొండేటి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి బుడిగే సైదులు, సీనియర్ నాయకులు గర్రె మురళీమోహన్, చెవుగోని నాగయ్య, కోశాధికారి రాచూరి శేఖర్, మండల ఉపాధ్యక్షుడు ఉప్పల నాగరాజు, టౌన్ యువ మోర్చా అధ్యక్షుడు మేడిపల్లి శివ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం లో భాగంగా మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు శాలువలు కప్పి పూలమాలలతో మెమొంటోళ్లు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కర్నాటి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయ సేవలు ప్రశంసనీయమన్నారు. ప్రోగ్రాం చైర్మన్ కంచర్ల.అనంతరెడ్డి, క్లబ్ కార్యదర్శి యానగండ్ల లింగయ్య, కోశాధికారి ముత్యాల రామకృష్ణారావు, లయన్స్ క్లబ్ సిజేఎస్ఎస్ దివ్యాంగ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్, బి. ఎం. నాయుడు, సీనియర్ లయన్ లీడర్ గుండా గోపాలకృష్ణ తోపాటు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పాతులోతు మంగ్ల నాయక్, ఉపాధ్యాయులు కే జ్యోతి, జై మమతా, పి. కౌసల్య, కే రవీందర్ రెడ్డి, జి రమ, ఎండి నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేంద్ర జల మంత్రిత్వ శాఖ ,నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, సి డబ్ల్యూ సి ,ఇరిగేషన్ మరియు కాడ్ సంయుక్తముగా నాగార్జునసాగర్ లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. నీటి పరిరక్షణ దాని ఆవశ్యకత మొదలగు అంశాలపై విద్యార్థులలో ,ప్రజలలో అవగాహన పెంచడానికి చిత్రలేఖన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నాడు నాగార్జునసాగర్ లోని విజయ విహార్ సమావేశ మందిరంలో ఇదే విషయంపై సెమినార్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ ఆర్ తంగమని, కృష్ణానది కోఆర్డినేషన్ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ బైరి, డైరెక్టర్ రమేష్ కుమార్, సాగర్ డ్యాం ఎస్ ఇ నాగేశ్వరరావు, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ , ఈ ఈ లు డి ఎస్ ప్రసాద్, కార్తీక్, సిడబ్ల్యుసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గ టికెట్ ముదిరాజులకు కేటాయించాలి

నవతెలంగాణ- మునుగోడు

మునుగోడు నియోజకవర్గం లో 35 వేల పైచిలుకు ఉన్న ముదిరాజులకే మునుగోడు బిఆర్ఎస్ టికెట్ ను కేటాయించాలని ముదిరాజ్ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్ డిమాండ్ చేశారు . మంగళవారం మండల కేంద్రంలోని మనీ గార్డెన్స్ లో నిర్వహించిన ముదిరాజుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటనలో ఒక్క ముద్దు రాజుకు కూడా టికెట్ కేటాయించకపోవడం దారుణమని మండిపడ్డారు .కెసిఆర్ ముదిరాజులపై వివక్షతను వీడనాడాలని లేనిపక్షంలో మునుగోడు నియోజకవర్గంలో ఒక్క ముదిరాజ్ ఓటు కూడా కెసిఆర్ పడదు అని ఓటమిని చవి చూడక తప్పదు అని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో కాయిత వెంకన్న ముదిరాజ్ , జెట్టి గణేష్ ముదిరాజ్ , వనం లింగయ్య ముదిరాజ్ , సురా శంకర్ ముదిరాజు , వీరమల్ల సైదులు ముదిరాజ్ , పండుగ అశోక్ ముదిరాజ్ , కిష్టాపురం ఉపసర్పంచ్ఆకుల అనిల్ ముదిరాజ్ , నారబోయిన జగన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు స్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆందోజు శంకరాచారి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ హైద్రాబాద్ నుండి సూర్యాపేటకు వెళ్తూ చౌటుప్పల్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలకు 60 నుండి 70 ఎమ్మెల్యే సీట్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. బీసీలు బహుజన సమాజ్ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట నియోజకవర్గంలో బీసీకి చెందిన వట్టె జానయ్యపై బీసీల ద్రోహి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అక్రమంగా పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్పుల అర్జున్, కత్తుల పద్మ, పరమేశ్, మస్కు నర్సింహా, సుభాశ్ చంద్రబోస్, శ్రీశైలం, వెంకటేశ్, బుగ్గరాములు పాల్గొన్నారు.

కరెంటు స్తంభాన్ని ఢీకొట్టిన స్కూల్ బస్సు

నవతెలంగాణ -రాజాపేట

రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ బస్సు మంగళవారం సాయంత్రం రేణిగుంట గ్రామంలో కరెంటు పోల్ కు ఢీ కొట్టింది. ఆ సమయంలో 20 మందికి పైగా విద్యార్థులు బస్సులో ఉన్నారు. భారీ ప్రమాదం తప్పి పిల్లలకు ఎలాంటి అపాయం జరగలేదు. కరెంటు పోలు విరిగిపోయింది. డ్రైవర్ అజాగ్రత్త ,ఫిట్నెస్ లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. యాజమాన్యం ఎన్నిసార్లు మొత్తుకున్నా పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.